# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 15 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 73/ పేజీలు : 8 / వెల : రూ.5/-




పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలి పెట్టరు

## వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి...


# మార్చేసింది

అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంది

### ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసింది

- ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదు
- ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీత
- రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది
- రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి
- రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోంది
- రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదు
- పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది

భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ



అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటోందని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు.

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. హరియాణాలోని హిస్సార్ విమానాశ్రయ ప్రారంభోత్సవంలో ప్రధాని మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్‌ను గుర్తుచేసుకుంటూ.. ఆయన పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయన్నారు. కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని

..2వ పేజీలో

## గత ప్రభుత్వ హయాంలో గోశాలలోకి విజిలెన్స్ వాళ్లనూ..

# అనుమతించలేదు

- గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదు
- నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు..
- పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా?
- హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా?
- మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి
- ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు
- జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు
- ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు
- ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి
- స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు
- రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు చెల్లించారు
- జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా..
- తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు
- పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం
- భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచాం : తితిదే ఈవో శ్యామలరావు



గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని తితిదే ఈవో శ్యామలరావు అన్నారు.

2 లో

# వర్షాలే వర్షాలు..!!

వచ్చే 3 రోజులు ఏపీకి రెయిన్ అలర్ట్...

### తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి

2 లో

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. పగలు ఎండ ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే.. సాయంత్రం వేళల్లో వర్షం కురుస్తోంది.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం.. అలర్ట్ జారీ చేసింది. ఒక ద్రోణి పశ్చిమ రాజస్థాన్ నుండి తూర్పు రాజస్థాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠ్వాడ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సగటు




## కుమారుడి పేరుపై అన్నా కొణిదెల

# భారీ విరాళం



సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడి కోలుకున్నాడు. కుమారుడు కోలుకోవడంతో పవన్ సతీమణి అన్నా కొణిదెల తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

..2వ పేజీలో

## సన్నబియ్యంతో సహపంక్తి భోజనం..

### మహిళకు సీఎం అభినందనలు



రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది. ఈ సందర్భంగా సన్న బియ్యం తీసుకున్న సిద్ధిపేట మహిళ చేసిన పనిని చూసి సీఎం రేవంత్ మెచ్చుకోకుండా ఉండలేకపోయారు.

..2వ పేజీలో

## ఎవరినీ వదలను..

### ట్రంప్ మరో బాంబు



గత కొన్ని రోజుల నుంచి అమెరికా, చైనా దేశాల మధ్య టారిఫ్ వార్ నడుస్తోంది. రెండు దేశాల అధినేతలు తగ్గేదేలా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ట్రంప్ మాత్రం ఓ మెట్టుపైనే ఉన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌ల మధ్య టారిఫ్ యుద్ధం నడుస్తోంది. ఒక దేశంపై మరో దేశం భారీ ఎత్తున టారిఫ్ విధించుకుంటున్నాయి. ఒకరకంగా టారిఫ్ నెపంతో

..2వ పేజీలో



## అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను

# మళ్లీ ప్రారంభిస్తాం

### : సీఎం చంద్రబాబు

**పొన్నెకల్లు:** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ

..2వ పేజీలో

## అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని..


# సాధించుకుందాం

### డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను స్మరించుకుందాం : సీఎం చంద్రబాబు

- స్వాతంత్ర్యోద్యమ వీరుడిగా దేశానికి బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం
- అంబేద్కర్ జయంతి సందర్భంగా అంజలి ఘటించిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్
- రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి సీఎం ప్రాధాన్యమిస్తున్నారన్నారు
- కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తాం
- భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఆదర్శప్రాయమైనది : నారా లోకేశ్
- భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం
- దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం
- అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు
- అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది
- అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని లోకేశ్ పిలుపు

**అమరావతి:** ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను ఆయన జయంతి సందర్భంగా స్మరించుకుందామని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖ మంత్రిగా, స్వాతంత్ర్యోద్యమ వీరుడిగా దేశానికి ఆ మహానుభావుడు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో చంద్రబాబు పోస్ట్ చేశారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని.. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని సీఎం పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు హృదయపూర్వకంగా అంజలి ఘటిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి సీఎం ప్రాధాన్యమిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తామని.. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. భారతీయ సమాజానికి అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా

..2వ పేజీలో




రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను సీఎం చంద్రబాబు స్మరించుకున్నారు.

సూర్య



# వక్ఫ్ రూల్స్‌ను కాంగ్రెస్ తమ స్వార్థానికి మార్చేసింది



**(మొదటిపేజి తరువాయి)** నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## అంబేడ్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం

**(మొదటిపేజి తరువాయి)** నిలిచిపోతుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేడ్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని గుర్తుచేశారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు.

## గత ప్రభుత్వ హయాంలో గోశాలలోకి విజిలెన్స్ వాళ్లనూ అనుమతించలేదు

- గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదు
- నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు..
- పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా?
- హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా?
- మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి
- ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు
- జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు
- ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు
- ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి
- స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు
- రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు చెల్లించారు
- జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా..
- తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు
- పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం
- భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచాం : తితిదే ఈవో శ్యామలరావు

**తిరుమల:** గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని తితిదే ఈవో శ్యామలరావు అన్నారు. తిరుమలలో నిర్వహించిన మీడియా సమావేశంలో



ఆయన మాట్లాడారు. "నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించుకోలేని నీళ్లు పట్టిస్తారా? విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమతించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా? గోశాల ఆవరణలో చెల్లాచెదురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచాం." అని ఈవో శ్యామలరావు తెలిపారు.

## ఎవరినీ వదలను..ట్రంప్ మరో బాంబు

**(మొదటిపేజి తరువాయి)** పరోక్ష యుద్ధానికి దిగుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ చైనా ఉత్పత్తులపై ఏకంగా ఏకంగా 145 శాతం సుంకాలను విధించారు. చైనా కూడా వెనక్కు తగ్గేదేలా అన్నట్లు..టారిఫ్‌ను 84శాతం నుంచి 125 శాతానికి పెంచినట్లు స్పష్టం చేసింది.

## కుమారుడి పేరుపై అన్నా కొణిదెల భారీ విరాళం

**సింగపూర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడి కోలుకున్నాడు. కుమారుడు కోలుకోవడంతో పవన్ సతీమణి అన్నా కొణిదెల తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.**



**తిరుమల :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమలలో భారీ విరాళాన్ని అందజేశారు. నిత్యాన్నదానికి తిరుమల అధికారులకు రూ.17 లక్షల విరాళం అందజేశారు అన్నా కొణిదెల. ఈరోజు (సోమవారం) అన్నదానంలో మధ్యాహ్నం భోజనానికి అయ్యే రూ.17 లక్షల రూపాయలను తన కుమారుడు మార్క్ శంకర్ పేరిట పవన్ సతీమణి విరాళంగా టీటీడీ అధికారులకు ఇచ్చారు. అలాగే తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో అన్నా లెజినోవా అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారిని పవన్ సతీమణి అన్నా లెజినోవా సోమవారం తెల్లవారుజామున దర్శించుకున్నారు. సింగపూర్‌లో పవన్, అన్నా లెజినోవా దంపతుల కుమారుడు మార్క్ శంకర్ అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. తన కుమారుడు కోలుకోవాలంటూ శ్రీవారిని మొక్కుకున్నారు అన్నా కొణిదెల. మార్క్ శంకర్ త్వరగానే కోలుకోవడంతో మొక్కును తీర్చుకునేందుకు నిన్న (ఆదివారం) తిరుమలకు వచ్చారు. ఈ సందర్భంగా గాయత్రి నిలయం వద్ద అన్నా లేజీ నోవాకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. టీటీడీ నిబంధనల ప్రకారం డిక్లరేషన్‌పై సంతకం చేసి ఆమె వరాహస్వామిని దర్శించుకున్నారు. ఆపై పద్మావతి కళ్యాణ కట్టకు చేరుకుని.. శ్రీవారికి మొక్కుగా తలనీలాలు సమర్పించారు. రాత్రి తిరుమల్లోనే బస చేసిన అన్నా కొణిదెల.. ఈరోజు (సోమవారం) సుప్రభాత సేవలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తిరుమలలో అడుగడుగునా ఆలయ సాంప్రదాయాలు పాటిస్తూ శ్రీవారికి మొక్కులు చెల్లించారు అన్నా కొణిదెల. దేవుడికి హారతిచ్చి, కొబ్బరికాయ కొట్టారు. ఈరోజు ఉదయం శ్రీవారిని దర్శించుకున్న అనంతరం.. రంగనాయకుల మండపంలో అన్నా లెజినోవాకు వేదపండితులు వేద ఆశీర్వాదం అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారి దర్శనానంతరం ఉదయం 10 గంటలకు తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కుమారుడు మార్క్ శంకర్ పేరిట రూ.17 లక్షల విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఆపై భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. తిరుమల పర్యటన ముగించుకుని రోడ్డు మార్గం గుండా రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు డిప్యూటీ సీఎం సతీమణి. రేణిగుంట విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు అన్నా లెజినోవా పయనమయ్యారు. కాగా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు పర్యటనలో ఉన్న సమయంలో సింగపూర్‌లో ఓ స్కూల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆయన కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. శంకర్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. వెంటనే పవన్ కళ్యాణ్‌తో పాటు చిరు దంపతులు కూడా సింగపూర్‌కు వెళ్లి శంకర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మార్క్ శంకర్ ఆరోగ్యం మెరుగుపడటంతో అక్కడి వైద్యుల సలహాతో చిన్నారిని వెంటనే హైదరాబాద్‌కు తీసుకొచ్చారు పవన్ కళ్యాణ్.

## సన్నబియ్యంతో సహపంక్తి భోజనం.. మహిళకు సీఎం అభినందనలు

**రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతోంది. ఈ సందర్భంగా సన్న బియ్యం తీసుకున్న సిద్ధిపేట మహిళ చేసిన పనిని చూసి సీఎం రేవంత్ మెచ్చుకోకుండా ఉండలేకపోయారు.**

**హైదరాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది కాంగ్రెస్ సర్కార్. రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కూడా కాంగ్రెస్ హామీల్లో ఒకటి. ఇచ్చిన హామీ మేరకు ఉగాది కానుకగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదలుపెట్టారు. ఇప్పటి వరకు రేషన్ కార్డుదారులకు వస్తున్న దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యాన్ని పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రతీ రేషన్‌కార్డుదారునికి ఆరు కిలోల చెప్పున్న సన్న బియ్యాన్ని ఇస్తున్నారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం రావడంతో పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సిద్ధిపేట జిల్లాకు చెందిన ఓ మహిళకు కూడా రేషన్‌కార్డు ద్వారా సన్న బియ్యం వచ్చింది. దీంతో ఎంతో ఆనందం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తన ఆనందాన్ని నలుగురితో పంచుకోవాలని అనుకుంది. అనుకున్నదే తడవుగా ఆమె చేసిన ఓ పనితో స్వయంగా ముఖ్యమంత్రి అభినందలను పొందింది. ఇంతకీ సిద్దిపేట మహిళ ఏం చేసింది... సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు ఏంటో ఇప్పుడు చూద్దాం

**రేవంత్ ట్వీట్ ఇదే..** 'సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట గ్రామానికి చెందిన కూతురి లక్ష్మీకి నా ప్రత్యేక అభినందనలు. తనకు వచ్చిన 24 కిలోల సన్న బియ్యంతో ఆమె ఊరందరికి సహపంక్తి భోజనం పెట్టి, ఈ పథకం పేదల జీవితాల్లో ఎంతటి ఆనందాన్ని నింపిందో చెప్పే ప్రయత్నం చేసింది. సన్నబియ్యం లబ్ధిదారులే మా ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్లు' అంటూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా లక్ష్మీ చేసిన పనికి నెటిజన్లు కూడా ఆమెను అభినందిస్తున్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : సీఎం చంద్రబాబు

**రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. అంబేద్కర్ సూచించిన మార్గంలో నడుద్దామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను సీఎం చంద్రబాబు స్మరించుకున్నారు.**



**అమరావతి:** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడు తుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళిత అభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.

**దేశానికి అంబేద్కర్ సేవలు నిరుపమానం: మంత్రి నారా లోకేష్**



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

**మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడారు:మంత్రి అనగాని సత్యప్రసాద్**



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నివాళులు అర్పించారు. భారత దేశ అగ్రగణ్య మేధావుల్లో బీఆర్ అంబేద్కర్ ఒకరని స్మరించుకున్నారు. ఆధునిక భారత దేశ నిర్మాణంలో ఆయనది చాలా కీలక పాత్ర అని గుర్తుచేసుకున్నారు. దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించారని అన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిరంతం పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని తెలిపారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడని చెప్పారు. మహిళలు, కార్మికుల హక్కుల సాధన కోసం ముందుండి నడిచిన నేత అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు నేటికి కూడా ఎంతో ఆచరణీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

**సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడారు**
**: మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**




రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి నివాళి అర్పించారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని తెలిపారు. రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అంబేద్కర్ ది విగ్రహం కాదు దళితుల ఆత్మగౌరవానికి చిహ్నమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని అన్నారు. పీ4తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడానికి చంద్రబాబు పాటుపడుతున్నారని చెప్పారు. అంబేద్కర్ కలలు కన్న సమాజం కూటమి పాలనతోనే సాధ్యమని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉద్ఘాటించారు.

## అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను... మళ్లీ ప్రారంభిస్తాం: సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** చేసింది" అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు

## వర్షాలే వర్షాలు..!!

**(మొదటిపేజి తరువాయి)** సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఒక ద్రోణి ఈశాన్య మధ్యప్రదేశ్ దాని పరిసర ప్రాంతా లలలో ఉన్న ఉపరితల ఆవర్తనం నుండి దక్షిణ తీరప్రాంత ఒడిశా వరకు ఛత్తీస్‌గఢ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, యానాం, పరిసర ప్రాంతాలలో సగటు




సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న నిన్నటి ఉపరితల ఆవర్తనం బలహీనపడింది. దిగువ ట్రోపో ఆవరణములో ఆంధ్ర ప్రదేశ్, యానములో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో వచ్చే మూడు రోజులు ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలిపెట్టరు..

## ఛోక్సీ అరెస్టుపై కేంద్రమంత్రి స్పందన

పంజాబ్ నేషనల్ బ్యాంకును రూ.వేల కోట్లు మోసం చేసిన వజ్రాల వ్యాపారి మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రి పంకజ్ చౌధరీ స్పందించారు. విదేశాలకు పారిపోయిన వారిని పట్టుకొస్తామని ప్రధాని మోదీ వాగ్దానం చేశారని, ఆ హామీని నెరవేరుస్తున్నామని చెప్పారు. పేదలను దోపిడీ చేసిన వాళ్లను మోదీ వదిలిపెట్టరని తెలిపారు. మెహుల్ ఛోక్సీని అరెస్టు చేయడం గొప్ప విజయమని అభివర్ణించారు. భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అతడిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. గత శనివారమే ఛోక్సీని అరెస్టు చేయగా.. ప్రస్తుతం అతడు జైల్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, అనారోగ్య కారణాల రీత్యా అతడు వెంటనే బెయిల్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశాలు ఉన్నాయి.



అరెస్టు నేపథ్యంలో సీబీఐ, ఈడీ అధికారులు ఛోక్సీ అప్పగింతకు బెల్జియంను అభ్యర్థించనున్నాయి. ఇటీవలే 26/11 దాడుల కుట్రదారు తహవ్వుర్ రాణాను భారత్ అమెరికా నుంచి రప్పించిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ ఛోక్సీ అరెస్టుకు ప్రాధాన్యం సంతరించుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను దాదాపు రూ.13 వేల కోట్లకు పైగా మోసం చేశారని 2018లో ఆరోపణలు వెల్లువెత్తిన అనంతరం ఛోక్సీ, అతడి మేనల్లుడు నీరవ్ మోదీ (కేసులో మరో ప్రధాన నిందితుడు) దేశం విడిచి పారిపోయారు. ఛోక్సీ ఆంటిగ్వా-బార్బుడాకు వెళ్లగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఆశ్రయం పొందాడు. ఛోక్సీ బెల్జియం పౌరసత్వం తీసుకున్నాడని గత నెల అక్కడి ప్రభుత్వం ధ్రువీకరించింది.

# యార్డులో ధాన్యాన్ని మిల్లులకు తరలింపు

**ఎమ్మార్వో చొరవతో సమస్యకు పరిష్కారం**

**జగ్గయ్యపేట ఏప్రిల్14 సూర్యన్యూస్** : స్థానిక మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుకవచ్చిన రైతుల ఆవేదనతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది.దీనితో జగ్గయ్యపేట



మండల తహశీల్దార్ పి మనోహర్ రంగంలోకి దిగి రైతుల సమస్యలను తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియ జేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ మార్కెట్ యార్డులో వచ్చిన రబీ ధాన్యాన్నికి ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర 75 కేజీల బస్తాకు 1740 రూపాయలు ధర చొప్పున చెల్లించే విధంగా స్థానిక అనుమతులు పొందిన మిల్లర్లతో మాట్లాడి దగ్గరుండి లోడును ఎత్తించారు..దీనితో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ అధికారి రాహుల్,సొసైటి అధికారి రైతులు పాల్గొన్నారు.

**ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో**

# ఘనంగా జరిగిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ధర్మవరం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** పట్టణం లోని ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫీస్ నందు బాబాసాహెబ్ డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ జయంతి



సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి, అయన జయంతిని నేషనల్ లీగల్ అడ్వైసర్ శ్రీమతి డాక్టర్. జుకూరు సుమలత మరియు నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యుల నడుమ చాలా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్. జుకూరు సుమలత మరియు నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్, బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి అని, ఎన్నో అవమానాలా తరువాత దేశం తలరాతనే మార్చే రాజ్యాంగం ని రచించిన రూప కర్త అని, విద్యను నమ్ముకున్న వారు వివేకవంతులు అని, దళితుల పాలిట దూత అని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గారి గొప్పతనం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమం లో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర మరియు నేషనల్ లీగల్ అడ్వైసర్ శ్రీమతి డాక్టర్ జుకూరు. సుమలత మరియు టీమ్ సభ్యులు జుకూరు. జగదీశ్ బాబు, కృష్ణపురం ఆఫ్సర్, చట్ట. రవివర్ధన్, నరేష్, చందు, ప్రభాకర్, షాఫ్రూదిన్, రమణ, పర్వీన్, శ్రీలక్ష్మి, శ్రీదేవి, జానూ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**సీతారామపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** రాజ్యాంగ రూపకర్త భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సీతారామపురం మండలంలోని నారాయణమ్మపేట




గ్రామంలో మాల మహానాడు సీనియర్ నాయకులు మల్లారపు చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. నారాయణమ్మపేట ఎస్సీ కాలనీకి అంబేద్కర్ నగర్ గా బోర్డును ఏర్పాటు చేశారు. తొలుత బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యగా ఆదేతిగా హాజరైన సర్పంచి కొడవటి కంటి భాగ్యమ్మను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లారపు చెన్నకేశవులు మాట్లాడుతూ అనగారిన వర్గాల ఆశా జ్యోతిగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగాన్ని నిర్మించి సామాజికంగా ఆర్థికంగా బలహీనులు బలవంతులు అవ్వడానికి మార్గదర్శకాన్ని చూపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం పట్ల గౌరవంగా నడుచుకుని అంబేద్కర్ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గ వరపు రత్నం, ఎస్ ఎఫ్ డి సంస్థ ప్రతినిధి తిరుపతయ్య, దళిత నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సీతారామపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మండలంలోని బసినేనిపల్లి మెయిన్ రోడ్డు లో ఎంపీపి నిధులుతో అరుగు నిర్మాణ పనులుకు ఎంపీపి చింతం రెడ్డి పద్మావతి సోమవారం శంకుస్థాపన నిర్వహించారు.అరుగు నిర్మాణ పనులు నాణ్యత గా నిర్వహించి త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులు, కాంట్రాక్టర్ కు ఎంపీపి సూచించారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ మండల కన్వినర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి,వైసిపి నాయకులు కలివెల సతీష్,అభిలాష్, అహ్మద్ ప్రవీణ్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావి అంబేద్కర్

**సీతారామపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రత్నం పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



134వ జయంతి వేడుకలను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల అభ్యున్నతే ధ్యేయంగా బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కి ప్రాథమిక హక్కులు కలిగేలా సమాజంలో స్వాతంత్రంగా జీవించేలా హక్కులను ఏర్పాటు చేసి వివక్షతను లేకుండా నవ భారతాన్ని నిర్మించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, మాజీ ఎంపీపీ అబ్రహం, మండల నాయకులు వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, జాషువా, ఎస్. రాజశేఖర్, పిడుగు రమేష్, శేఖర్, మల్లారపు చెన్నకేశవులు, ఏవి రమణయ్య, పాలగిరి వెంకట సుబ్బరాజు,వందనం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

**మహానంది ఏప్రిల్ 14 సూర్య న్యూస్** అంబేద్కర్ ఆశయాలు జాతికి స్ఫూర్తిదాయకమని మహానంది మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామ మజరా పుట్టపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గ నిర్దేశాలను అనుసరిస్తూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పనులు చేసి ప్రగతి పదం వైపు సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. మండల జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన, బడుగు,



బలహీన, బహుజన వర్గాల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేసి ప్రపంచ మేధావిగా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.భారతదేశ దర్శనికుడు బిఆర్ అంబేద్కర్ అని 20వ శతాబ్దపు ఉత్తమ సేవ అవార్డు గ్రహీత జి. రామకృష్ణ అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కంచర్ల శివ, మారెడ్డి జయరాం, కాకర్ల శివ, జనసేన నాయకులు శివ, మహేష్ , వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మ మహేశ్వర్ రెడ్డి, కందుల రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కష్టపడిన ప్రపంచ మేధావి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సయ్యద్ నిసార్ ఆధ్వర్యంలో వైసీపీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, వైస్ ఎంపీపీ అంజిన రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీలు చలపతి, మల్లన్న, మాధవ రెడ్డి,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, వైసిపి ఎస్సీ సెల్ నాయకులు నరస, జనార్దన్, ఎట్టి నారాయణ, లేపాక్షి మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు నాయనపల్లి ఎస్.తిప్పన్న, వైసీపీ నాయకులు ఈడిగ శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, మానెంపల్లి రామాంజినేయులు, మంజునాథ్, ఉపసర్పంచ్ వెంకటేష్,కొండూరు నరసింహులు, రామకృష్ణారెడ్డి, కల్లూరు నాగిరెడ్డి, మోహన్,లేపాక్షి అంగడి రామాంజనేయులు, దామోదర్ రెడ్డి,అంజినరెడ్డి, ఆన్సర్, మేస్త్రి అశ్వతప్ప,మద్దిలేటి,బింగిపల్లి ఆదినారాయణ రెడ్డి, ఆనంద్, నంజుండప్ప, ఈశ్వర్ రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి స్మరించుకుంటూ**

# చిత్రపటానికి ఘన నివాళులు

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్** ని పట్టణం లో 9 వ వార్డు ప్రకాష్ నగర్ లోభారత రాజ్యాంగ సృష్టికర్త,బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు,కష్టపడిన



ప్రపంచ మేధావి, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు వార్డు ఇంచార్జ్ అవుట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ నగర్ లో తొలిసారిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్135వ జయంతి జరుపుకోవడం.ఈ అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉంది అన్నారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చక్రి నాయక్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి కుమార్, ప్రవీణ్ కుమార్, బాలునాయక్, విజయ్,మహేష్, వేణు,హరీశ్,బిఎల్ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చూపిన మార్గం అనుసరణీయం

**జనసేన నేత ఉదయభాను**

**జగ్గయ్యపేట ఏప్రిల్14 సూర్య న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పట్టణంలోని



క్రిస్టియన్ పేట,ఆనంద సాయి ఆలయం వద్ద, రైతు బజారు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జనసేన నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉదయభాను మాట్లాడుతూ బాబా సాహిబ్ .అంబేద్కర్ తాను అనుభవించిన సామాజిక వివక్షను సవాల్ గా తీసుకుని విజయం సాధించి విశ్వ మానవ సౌభ్రాతృత్వానికి దిక్సూచిగా నిలిచి,ప్రపంచ మేధావిగా ఎదిగిన అంబేద్కర్ జీవితం ఆదర్శ ప్రాయమన్నారు.భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ మన దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని కొనియాడారు.ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి...

# ప్రాణదానమవుతుంది..

**డి.ఎస్.పి హేమంత్ కుమార్**

**ధర్మవరం ఏప్రిల్ 12 సూర్య న్యూస్** రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుందనీ డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు





కన్నా వెంకటేష్ ఆధ్వర్య ంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో రక్తదాన శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మా ట్లాడుతూ



రక్తదాన శిబిరా లు ఎంతోమందికి స్ఫూర్తి నిస్తాయని తెలిపారు. కన్నా వెంకటేష్ చేసిన ఈ సేవలు ఎంతో మందికి స్ఫూర్తి కావాలని తెలిపారు. పోలీస్ శాఖ తరపున మా వంతు సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా ఉంటాయని తెలిపారు. అనంతరం కన్నా వెంకటేష్ మాట్లాడుతూ యువత సహకారంతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా ఈ రక్తదాన శిబిరమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో 28 మంది రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. రక్తదాన శిబిరాలు ప్రతి సంవత్సరం పలుమార్లు నిర్వహిస్తున్నామని, రక్తదాన శిబిరానికి స్పందన రావడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గోపి కుమార్, కౌన్సిలర్ కేతా లోకేష్, డాక్టర్ నరసింహులు, చంద్రశేఖర్, నాగరాజు, జయప్రకాష్, ఉదయ్ కుమార్, నాగరాజు, విష్ణు, నరేంద్ర, శివయ్య, శంకర ,వీరప్ప పాల్గొన్నారు.

# సాటిలేనివి అంబేద్కర్ సేవలు

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**




**జగ్గయ్యపేట ఏప్రిల్14 సూర్య న్యూస్** భారతీయ సమాజానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు సాటిలేనివని స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో క్రిస్టియన్ పేట బలుసుపాడు మెయిన్ రోడ్డు క్రిస్టియన్ పేట ఇందిరా కాలనీ,సాయిబాబా గుడి వద్ద అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక నాయకులు తో కలిసి ఎమ్మెల్యే తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది అని అన్నారు.దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని అన్నారు.అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మరియు వివిధ హోదాలలో ఉన్న ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**అంబేద్కర్ అందరివాడు ఆయన ఆశయాలను ఆచరించాలి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానమే కూటమి ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. అంబేద్కర్ దూరదృష్టితోనే నేడు మనమంతా స్వేచ్ఛగా సమాజంలో బతకగలుగుతున్నామని అభివృద్ధి ఫలాలు పొందుతున్నామన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జగ్గంపేట అంబేద్కర్ కాలనీ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్ పర్యవేక్షణలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ జ్యోతుల నెహ్రూ దళిత బంధువు అని దళితులను రైతులను చేయాలని 78 ఎకరాల భూమి దళితులకు అందించిన ఘనత నెహ్రు కె దక్కుతుందని జగ్గంపేట నియోజకవర్గం లో కుల మతాల కతీతంగా జ్యోతుల నెహ్రూ పరిపాలన సాగుతుందని అన్నారు.ఈసందర్భంగా నెహ్రూ



మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని ఆయన కాంస్య విగ్రహాన్ని జగ్గంపేట సెంటర్లో ఏర్పాటు చేస్తానని ఈదేశానికి భవిష్యత్తులో ఏమి కావాలి, ఎటువంటి బాటలో నడవాలి అని బీద, బడుగు, బలహీన వర్గాలు, తాడిత, పీడిత ప్రజలందరూ కూడా ఆర్థిక వ్యత్యాసం లేకుండా సమసమాజంలో అందరూ ఒక్కటిగా బతకడానికి ఏమి కావాలని ఒక దూరదృష్టితో ఆలోచన చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని కొనియాడారు. రాజ్యాంగం భారతదేశ ఔన్నత్యాన్ని పెంచిన డా.అంబేద్కర్ మన దేశంలో పుట్టడం, మన అందరికీ ఆదర్శనీయులు కావడం మన అందరి పూర్వ జన్మ సుకృతమన్నారు. ఇంతటి గొప్ప మహనీయుడి 134వ జయంతి సందర్భంగా ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, సాంబత్తుల రాజేష్, మురారి రవికుమార్, తుమ్మల కిషోర్, ఎలగపల్లి ఎర్నస్ట్ రాజు, పడాల చంటిబాబు, కడితి లాజర్, పోతుల జాను, వీధి శ్రీనివాస్, కందరాడ చంద్రావు, మెల్లిమి శేఖర్, సింగర్ల నూకరాజు, చే వా వెంకటేశులు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు స్ఫూర్తి ప్రధాత...
# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్


**కర్నూలు ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** మహిళలకు స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు.



ప్రపంచ మేధావి, బహుజనుల ఆరాధ్య దైవం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కర్నూలు జిల్లా బి క్యాంపు నందు గల యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, కామన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
# జయంతి వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పురం పురపాలక కార్యాలయంలో ఉన్న బాబా



సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ ప్రత్యేక అతిథిగా విచ్చేసియున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి, జోహార్ అంబేద్కర్ అనే నినాదులు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల వెనుకబడిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని తెలియజేసి అందరికి భారతరత్న డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యాలయంలో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్న మార్కెట్ లో ఎస్ సి సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్లు అంజలి, సునీత, నాగమణి, ఇర్షాద్ అహమ్మద్, ఇంచార్జీ ఎమ్.ఈ. మోహన్, డి.ఈ.ఈ. ఆనందరాజు, ఏ.ఈ. లు జనార్ధన్, శంకర్, టిపిఎస్ అలివేలమ్మ, మేనేజర్ సుధాకర్, టీడీపీ సీనియర్ నాయకులు, వెంకటేశ్ రెడ్డి, సుమో సీనా, చెరువు వెంకటేష్, ఎస్ సి సెల్ అధ్యక్షులు బి.ఎన్. మూర్తి, మునిసిపల్ అధికారులు, మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో
# ఘనంగా గిరిధర్ గౌడ్ జన్మదిన వేడుకలు


**గోరంట్ల ఏప్రిల్ 14 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్ జన్మదిన వేడుకలను మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో



మైనార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో గల గిరిధర్ గౌడ్ స్వగృహంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు, అలాగే పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఉస్మాన్ ఖాన్, రఫీక్,మహబూబ్ భాష, ఆరిఫ్, అతవుల్లా,సనా వుల్లా, నిజామ్, త్యాగరాజు, మాజీ వార్డు మెంబర్ నిమ్మల కిష్ట, రామచంద్ర, మామిడి కాయల హరి ప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన
# జనసేన నాయకులు

**పామిడి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డాక్టర్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి అంబేద్కర్



విగ్రహానికి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాలలు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈరోజు మనందరం తలెత్తుకొని తిరుగుతున్నామంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే మనమందరం ఎంతటిదేకైనా వెళుతున్నామంటే కేవలం ఆయన రాసిన రాజ్యాంగం ఏది ఏమైనా మన కోసం ముందుగానే ఆలోచన రాజ్యాంగం రచించిన నాయకుడు ఎప్పటికీ మరువలేని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధనుంజయ, ప్రధాన కార్యదర్శులు జగదీష్, షేక్షావలి, వేణుగోపాల్ ,అనిల్ కుమార్, అర్జున్, శ్రీనివాసులు, పెన్ ఓబులేసుజనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండలంలో పలుచోట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సి.బెళగల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మండలంలోని పలుచోట్ల నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి, మొదటిగా సి.బెళగల్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన సమితి అధ్యక్షులు శశిధర్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో కమిటీ సభ్యులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలకల్ గ్రామంలో టిడిపి నాయకులు అమర్ ఆధ్వర్యంలో పోలకల్ బస్టాండ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం పలుకుదొడ్డి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని మండల ఎమ్మార్వో పురుషోత్తముడు, బెళగల్ ఎస్సై తిమ్మారెడ్డి, ఎంపీడీవో రాణెమ్మ, తదితర మండల స్థాయి అధికారులు నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు భీమన్న, నాగరాజు, పలుకు దొడ్డి నుండి వెంకటేశు, బజ్జన్న, భక్తరాజు, కోలంట్ల రవి, చెన్నప్ప, మిద్ద దేవదానం, తదితర గ్రామ నాయకులు కలిసి నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం సిబెళగల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్



ఆధ్వర్యంలో యువత మొత్తం బైకులతో ర్యాలీ నిర్వహించి, డీజే లతో అంబేద్కర్ పాటలకు చిందులేస్తూ, ఊరేగింపుతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, కేకును కట్ చేసి అనంతరం విగ్రహం ముందు యువత పాటలకు చిందులేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఊరేగింపు ర్యాలీలో భీమన్న, పేమెరా నాగరాజు, మెకానిక్ ప్రకాష్, సంధ్య పోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఆ తరువాత కోడుమూరు బిజెపి కన్వీనర్ ప్రేమ్ కుమార్ బెళగల్ మండలంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కోడుమూరు నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మండలంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు డాక్టర్ సతీష్ వెంట వైఎస్ఆర్సిపి నాయకులు తులసి రెడ్డి, టీజీ వెంకటేష్, సోమశేఖర్ రెడ్డి, మద్దిలేటి, పదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం పలుకుదొడ్డిలో గల నూతన అంబేద్కర్ విగ్రహానికి కూడా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన
# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**తన తల్లిదండ్రుల పేరిట టిడిపి సామాన్య కార్యకర్త కోలా శివ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు**

**జగ్గంపేట ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** పట్టణంలోని టవర్ కాలనీలో టిడిపి సామాన్య కార్యకర్త కోలా శివ తన తల్లిదండ్రులు కోల అప్పారావు అప్పలరాజు దంపతుల జ్ఞాపకార్థం



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పి పేదవారికి కూడు గుడ్డ నీడ తో పాటు సంక్షేమ పథకాలుకు నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఈరోజు జగ్గంపేట టవర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తన తల్లిదండ్రుల పేరిట తమ అభిమాన నాయకుడు పేద ప్రజల పెన్నిధి ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని నెహ్రూ శివను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, రాయి సాయి, కొల్లు రామకృష్ణ టవర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వై జి ఆర్ యూత్ ఆధ్వర్యంలో
# బధిరులకు అన్నదానం

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** పట్టణంలోని ప్రగతి చారిటబుల్ బధిరుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వై జి ఆర్ యూత్, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల



అధ్యక్షులు ఎం వి శేషయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు బదిరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే ఈ పిల్లలను చూస్తుంటే ఎంతో బాధాకరంగా ఉందన్నారు. పుట్టుక లో వైపరీత్యాల వల్ల పిల్లలు ఇలా జన్మించటం దురదృష్టకరమన్నారు. ఈ విద్యార్థిని విద్యార్థులకు వై జి ఆర్ యూత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టటం గర్వ నియమన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరెన్నో విద్యార్థిని విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దుగ్గిసెట్టి హరినాథ్, ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు, మహేష్, జి .అంకయ్య , డి .నటరాజు, నవీన్, సందీప్ రెడ్డి , సీతు, సాగర్, హరి, శ్రీకాంత్ ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై మజ్జిగ పంపిణీ

**గత 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చెల్లాయపాలెం అంబేద్కర్ యూత్**

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చల్లాయపాలెం లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముంబై జాతీయ రహదారిపై ప్రయాణికులకు వాహన చోదకులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 25 సంవత్సరాల నుంచి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**అంబేద్కర్ రిజర్వేషన్ పుణ్యం మే నేను చైర్ పర్సన్ అయినా**

**చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి**

**బుచ్చిరెడ్డిపాలెం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం జీవితాన్ని అంకితం చేసి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి మహిళా అభ్యున్నతికి కృషి చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అన్నారు. సోమవారం అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ




సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కల్పించిన రిజర్వేషన్ల ఫలితంగానే తాను బుచ్చిరెడ్డి పాళెం పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కాగలిగానన్నారు . రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా బుచ్చి నగర పంచాయతి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్లు, అధికారులు మరియు నాయకులతో కలిసి జొన్నవాడ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహనికి నివాళులు అర్పించిన అనంతరం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినం మన దేశ చరిత్ర గతిని మార్చిన రోజుగా అభివర్ణించారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన అక్షర యోధుడని కొనియాడారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సమానత్వం మరియు మహిళల హక్కుల కోసం పోరాడిన మహా పురుషుడిగా అంబేద్కర్ స్థానం చిర స్మరణీయమైనదన్నారు. కుల వివక్ష నిర్మూలన కోసంఅంబేద్కర్ జీవితాంతం పోరాడన్నారు. మనం ఏ పార్టీలో ఉన్నా ప్రజలకు న్యాయం చేయడమే మన ప్రధమ కర్తవ్యం కావలని ఆమె పిలుపు నిచ్చారు. అంబేద్కర్ చూపిన స్వేచ్ఛ సమానత్వ మార్గం మనందరికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది మరియు స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల హక్కుల కోసం...
# అలుపెరగని పోరాటం చేసిన గొప్ప నేత అంబేద్కర్

**ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**మణుగూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి, సమీపంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్య దైవమని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేతగా ఎదిగిన డాక్టర్ బాబా





సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్ము హుస్సేన్, చెక్క రమేష్, కళ్యాణ్ బాబు, మంద కృష్ణ, కనకయ్య, రాజలింగం, ఎమ్.జే.ఎఫ్ జిల్లా నాయకులు కనుకు రమేష్, ప్రసాద్, కొండయ్య, రజిత, విక్రమ్, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న

# జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**ఆ మహనీయుని ఆశయ సాధనకై మనం అందరం పనిచేయాలి:చిర్ల**

**కొత్తపేట ఏప్రిల్ 14సూర్య న్యూస్:** అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి కొత్తపేట మండలం బండారుపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బండారి పేట గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు ,చిన్నారులకు పుస్తకాలు, చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.




## కులాల కుళ్ళను కడిగేద్దాం

# అంబేద్కర్ ఆశయాలని సాధిద్దాం

**: గున్నాబత్తుల పూజా అనూష**

**జగ్గంపేట ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** అని నినాదాన్ని ఇస్తూ యువతలో ఐక్యత సమానత్వ భావాలు పెంపొందాలి అని ఆమె మాట్లాడారు మణికర్ణిక యువజన సంఘం తరుపున అంబేద్కర్ 134 జయంతి వేడుకలలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థ మిత్రులతో కలిసి పాల్గొన్నరు.టీం మణికర్ణిక అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూషనేటి సమాజంలో మహిళలు స్వేచ్ఛగా అన్ని రంగాలలో ముందడుగు వేస్తూన్నారు అంటే అవి అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులే అని ఆమె అన్నారు ప్రతి ఒక్క స్త్రీ తరుపున అంబేద్కర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో టీం మణికర్ణిక సభ్యులు మొగలంక శ్రీను,కూనపురెడ్డి చిన్ని,పీలా మణికంఠచంటి, తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశంలోని ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్మానియంగా నిలిచిపోయే ఒకే ఒక వ్యక్తి

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఆడ్వకేట్ శీలం భాస్కర్ నాయుడు**

**డోన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్.** రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నందు గల




ఆయన విగ్రహానికి డోంట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శీలం భాస్కర్ నాయుడు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి, సంఘసంస్కర్త, మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగపరంగా అనేక చట్టాలు సాధించిపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకాలను పురస్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడ్వకేట్లు శివరామయ్య, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్

# 134వ జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ తాలూకా కార్యాలయం నందు రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మార్గ నిర్దేశకుడు భారత




రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ తాలూకా ఇన్చార్జ్ గిరిగల రాంపుల్లారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామా పుల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు స్వచ్ఛ సమానత్వం సామరస్యంతో బ్రతుకుతున్నారంటే అది అంబేద్కర్ రాజ్యాంగ ద్వారానే సాధ్యమైందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆయన సూచించిన మార్గాలను అన్వేషిస్తూ సోదర భావంతో జీవించాలని కోరారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకే కాకా ప్రతి ఒక్కరికి ఆయన ఎంతో మేలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జున్ను ప్రసాద్ రెడ్డి టౌన్ ఇన్చార్జి ఎమ్మెస్ మహబూబ్ బాషా, సిరివెళ్ల మండల నాయకులు పెసర ఇచ్ఛాంద్ భాష, వీరారెడ్డి పల్లె బాలయ్య, చాగలమరి మండలం నాయకులు రాంపల్లి రామకృష్ణ, దాదిరామిరెడ్డి తాలూకా జనసేన పార్టీ ఎస్సీ సెల్ నాయకులు రత్నమయ్య మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఘనంగా డా"బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించిన దండోరా నాయకులు

**సోమందేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పార్టీలకతీతం గా, కులాలకు , మతాలకు అతీతంగా సోమందేపల్లి మండల దండోరా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను నెమరు వేసుకుంటూ ఆయన రాజ్యాంగం రాయకపోతే మనం భారతదేశంలో స్వతంత్రంగా బ్రతికే వారే కాదని ఈరోజు మనం ఇలా కూర్చున్నామంటే ఆ రాజ్యాంగ నిర్మాత రాసిన రాజ్యాంగమే ఈరోజు మనమం దరం ఇలా ఉన్నామని అలాంటి మహెూన్నతమైన మహనీ యుడి జయంతిని జరుపుకోవాలని మనందరికీ సంతోష దాయకమని, గర్వించదగ్గ విషయమని, ప్రతి సంవత్సరం ఇలాగే ప్రతి గ్రామంలోనూ ఐకమత్యతతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని మనస్ఫూర్తిగా జరుపుకోవాలని కోరు కుంటూ ఉన్నామని నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో, దండోరా నాయకులు సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,







ధనగిరి రామాంజనేయులు,సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, టిడిపి మండల కన్వీనర్ సిద్ద లింగప్ప,మాజీ ఎంపీపీ నడింపల్లి వెంకటేష్, టిడిపి నాయకులు భాను కీర్తి, హిందూపురం పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, టీడీపీ సోమందేపల్లి పట్టణ అధ్యక్షులు వడ్డే సూర్యనారాయణ,రాష్ట్ర బోయ వాల్మీకి డైరెక్టర్ డి.వి ఆంజనేయులు, సంజీవరెడ్డి, రాష్ట్ర బంజారా సేవా సంఘం అధ్యక్షులు నాగినాయని చెరువు సర్పంచ్ అంజి నాయక్,టీచర్ కిష్టప్ప, దండోరా రామాంజనేయులు, వైసిపి పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శీన, కూటమి నాయకులు మాజీ మండల బిజెపి కన్వీనర్ సోమశేఖర్,బిజెపి మండల కన్వీనర్ మంజునాథ్,జనసేన మండల ఇంచార్జ్ జేబీ ఉల్లా, పెయింటర్ రామాంజనేయులు, విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జున, విజ్ఞాన్ స్కూల్ టీచర్స్,రంగేపల్లి ఈశ్వర్ నాగరాజు, వార్డు మెంబర్ గంగాధర్, వార్డు మెంబర్ సాయిరాం, వార్డు మెంబర్ మురళి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గంగాధర్, మండల దళిత నాయకులు, బంజారా నాయకులు,పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమ్మిరెడ్డిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన


# ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** కొత్తపేట గ్రామం కమ్మిరెడ్డిపాలెంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలల వేసి నివాళులు అర్పించారు.అలాగే రావులపాలెం కొనాల అంబేద్కర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**చౌడేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత , బడుగు బలహీన,మైనార్టీల వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం హాస్టల్ లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తర్వాత మండల విద్యా శాఖ కార్యాలయం నందు తుల సిరాం, ఈశ్వర్ ల అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని అందంతో నినాదాలు చేస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీచర్ సహదేవయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశంలో పాటు ప్రపంచ దేశాల్లో ఉన్న బడుగు బలహీన మైనార్టీ వర్గాల కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,ఈ సందర్భంగా ఆయన తెల్పారు.కార్యక్రమంలో తురసీరాం, వెంకట్రమణ(గిరి), ఈశ్వర్, వెంకటస్వామి, మునస్వామి, బాబు రమేష్, లక్ష్మి పతి, రమణ, మార్కొండయ్య,నూర్ షాద్, శంకరయ్య, వెంకట్రమణ, సుధాకర్ రావు, బాలకృష్ణ, తదితరులుపాల్గొన్నారు.అంతేకాకుండా రెవిన్యూ కార్యాలయం లో, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో కూడా ఘనంగా నిర్వహించడం జరిగింది.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన

# రామతీర్థం అరుంధతి వాడ గ్రామస్తులు

**విడవలూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** మండలంలో రామతీర్థం అరుంధతి వాడ గ్రామస్తులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పూలమాలవేసి చేతిలో కర్పూరం వెలిగించి ఆరతి ఇచ్చారు పాలాభిషేకం చేశారు అలాగే కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మజ్జిగ పంపిణీ చేశారు అంగరంగ వైభవంగా జరిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం రాసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాము ఇంకా ఘనంగా నిర్వహిస్తానని గ్రామస్తులు అన్నారు ఆయన వల్ల ఎంతో మంచి జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలోమర్లపాటి దివాకర్, మర్లపాటి ప్రవీణ్ కుమార్, కుడుముల ఏడుకొండలు, బొమ్మి వినయ్, అరుంధతివాడ యూత్ పాల్గొన్నారు.



## రుద్రాభిషేకంలో పాల్గొన్న

# జిల్లా పరిషత్ చైర్మన్


**చౌడేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** పట్టణంలో వెలసిన శ్రీ అభిష్టద మృత్యుంజయ స్వామి ఆలయంలో అఖండ దీపారాధన మరియు రుద్రాభిషేకం లో పాల్గొన్న ఉమ్మడి చిత్తూరు జిల్లాల జడ్పీ చైర్మన్ జి శ్రీనివాసులు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి, ప్రధాన అర్చకులు పూర్ణ కుంబం తో స్వాగతం పలికారు,ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, రుద్రాభిషేకం చేశారు, అలాగే అఖండ ధీపారాధణ కూడా చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దామోదర్ రాజు,ఎంపీపీ రామూర్తి,మాజీ బోయకొండ చైర్మన్ శంకర్నారాయణ,సర్పంచులు, ఎంపీటీసీలు,ఎంపిడిఓ, రోహిణి,కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి

**గోరంట్ల ఏప్రిల్ 14 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో ఎరుకుల ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మొదట భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్టిఎస్సి విజిలెన్స్ మాంటిక్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ముఖ్యంగా యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఎస్టిఎస్సి విజిలెన్స్ మాటి కమిటీ నెంబర్ దేవరకొండ ఉమా శంకర్, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాకే వెంకటరాముడు,నారాయణ స్వామి,మండలఅధ్యక్షులు సాకే నర్సింహులు, సాకే సురేష్,సాకే కిష్ట ,సాకే రమేష్,సాకే గంగాద్రి,నాగరాజ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ కు బీజేపీ నివాళులు

**జగ్గయ్యపేట ఏప్రిల్14 సూర్య న్యూస్ :** భారతదేశాన్ని గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు మహెూన్నతమైన కార్యాచరణ అనుసరించిన డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట బీజేపీ అధ్యక్షుడు యాపోగు రాజా ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మన్నే శ్రీనివాస్, పసుపులేటి శ్రీకృష్ణ,వేదాసుబ్రహ్మణ్యం, జగ్గయ్యపేట రూరల్ మండలాధ్యక్షులు పగిడి పత్తి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కొల్లి భాను తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి విగ్రహానికి వెల్లువెత్తిన నివాళులు

**ఘనంగా అందరివాడు అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...అంబేద్కర్ విగ్రహానికి మాలలు వేసేందుకు పోటెత్తిన జనాలు**








**మణుగూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, సామాజిక, రాజకీయ, ఆర్థిక విధానాల నిర్ణేత, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల ఆరాధ్యదైవం భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అందరివాడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడని కుల, మత తారతమ్యం లేకుండా అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, జర్నలిస్టులు, అంబేద్కర్ సేవసమితి, పోలీస్ శాఖ, న్యాయవాదులు స్వచ్ఛందంగా పాల్గొని డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నడూ లేని విధంగా ఈ రోజు అన్ని రాజకీయ పార్టీల నేతలు, అన్ని కుల, గిరిజన, ప్రజా సంఘల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు క్యూ కట్టారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ తిరిగి అంబెడ్కర్ సెంటర్ వరకు జై బీమ్, భారత రాజ్యాంగం నిర్మాత, భారత రత్న అంబేద్కర్ జే అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో అంబెడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మణుగూరు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ సతీష్ కుమార్, సింగరేణి జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, మణుగూరు మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీలకు, కుల సంఘాలకు అతీతంగా అంబేద్కర్ వాదులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**మహబూబాబాబాద్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తిని మన అందరికి ఎంతో






ఆదర్శమని,అంబేద్కర్ జయంతి సందర్బంగా వారు బయ్యారం విచ్చేసి మాట్లాడుతు... కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన గడప గడపకు చేర్చాలని ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య నాయకుల సమావేశమును జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఏఐసిసి పిలుపుమేరకు భారతదేశంలో కాంగ్రెస్ సుస్థిర ప్రభుత్వము ఏర్పడేందుకు ప్రతి కార్యకర్త కంకణబద్ధులుగా నిలబడి పని చేయాలని కోరారు.మహాత్మా గాంధీ,నెహ్రూ తదితరుల ఆశయాలను నెరవేర్చాలని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేందుకు ప్రతి కార్యకర్త కాంగ్రెస్ సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అనంతరం బాలాజీ పేట గ్రామంలో వేల్పుల శ్రీను అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలననే మనమందరము సురక్షితంగా సుభిక్షంగా ఉన్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,చేరుకుపల్లి నాగమణి నరసయ్య,వెంకటపతి,మండ నాగరాజ్,నిర్మల రెడ్డి,కొండపల్లి లక్ష్మి,చంద్రరెడ్డి,పగడాల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ నిర్మాణంతో దేశానికే వన్నెతెచ్చిన

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎదిగారు**
**- ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు రూరల్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంతో దేశానికే వన్నె తెచ్చి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా డాక్టర్






బిఆర్ అంబేద్కర్ మంచి విద్యావేత్తగా ఎదుగుతూ స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అలాగే తన పార్టీ కార్యాలయంలో సైతం అంబేద్కర్ చిత్రపటానికి స్థానికన్యాతులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం కోసం సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారని, రాజ్యాంగ పొలాలతో బడుగు బలహీన వర్గాల్లో వెలుగులు నింపారని, భారత రాజ్యాంగ నిర్మాతగా స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత నవ సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని ఆయనను కొనియాడారు. అలాగే ప్రస్తుతం యువత ఆయన ఆశయాలకు అనువుగా ఉంటూ అంబేద్కర్ ఆశయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ సర్పంచ్ భర్త రామలింగప్ప మాజీ తెదేపా రాష్ట్ర కార్యదర్శి అటేకల్ జగన్మోహన్ బాబు టిడిపి యువ నాయకులు సతీష్ కుమార్, రంగనాథ్, యుగంధర్, మారేష్, ఆరు మండలాల తెదేపా కార్యకర్తలు మండల కన్వీనర్లు అశోక్ యాదవ్ సర్పంచులు వార్డు మెంబర్లు బూత్ కన్వీనర్లు నగర డోనా అంబేద్కర్ యూత్ కార్యకర్తలు తెదేపా నాయకులు సురేంద్ర నాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ తెలుగు యువత నాయకులు శేఖర్ ,రాజు, రామంజి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిలను తనిఖీ చేసిన ఎస్ఐ నారాయణ



**పులివెందుల ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** పట్టణంలోని పలు లాడ్జిలను సోమవారం తెల్లవారుజామున ఎస్సై నారాయణ తనిఖీ చేశారు, ఆయన లాడ్జిల్లలోనీ రికార్డులను మరియు గదులను పరిశీలించి కస్టమర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లాడ్జిల నిర్వాహకుల రికార్డులను పక్కాగా నిర్వహించాలని, అలాగే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని ఎస్సై నారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో మరి కొంతమంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను నిర్వహించిన

## పందిపర్తి సర్పంచ్ ఎర్రమ్మ కుమారుడు గజేంద్ర

**సోమందేపల్లి ఏప్రిల్ 14 సూర్య న్యూస్** సోమందేపల్లి మండలం అందిపర్తి సర్పంచ్ ఎర్రమ్మ గజేంద్ర ల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత





డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా, గ్రామంలో ప్రతి ఒక్కరూ 135వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని సంతోషంగా జరుపుకున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, పుర ప్రముఖులు, యువత, సంతోషంగా ఫొలాహారం చేస్తూ డాన్సులు ఆడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ మాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.సి బి హరి,మాజీ ఎంపీటీసీ ఏ.మూర్తి, లాయర్ బాలాజీ, వార్డు మెంబర్ సి.నిడిమామిడి, ఏ. నరసింహామూర్తి, వార్డ్ మెంబర్ బి.తిప్పన్న, పందిపర్తి దళిత నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాజ్యాంగ విలువలను కాపాడటమే...

# అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి

**అయిదేళ్ల తరువాత ఆంధ్రాలో అంబేద్కర్ రాజ్యాంగ పాలన : ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** రాజ్యాంగ విలువలను కాపాడటమే మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట వీరుడిగా,రాజ్యాంగ నిర్మాతగా,భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి కోసం,ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు.కుల వ్యవస్థ,అస్పృశ్యత నిర్మూలన పోరాడిన మహనీయుడనికి ఘన నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమన్నారు. గత అయిదేళ్లలో దళిత వర్గాలపై దాడులు ఎక్కువ జరిగాయని,ప్రాణాలు కూడా పోయాయిన దళిత బిడ్డలకు ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నానని గుర్తు చేసుకున్నారు.బడుగు బలహీనవర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం







అంబేద్కర్ రాజ్యాంగంలో ఏ హక్కులనైతే పొందుపరచారో గత అయిదేళ్లలో ఆ హక్కులను కాలరాసారని అన్నారు.అయిదేళ్ల తరువాత ఆంధ్రాలో అంబేద్కర్ రాజ్యాంగ పాలన కొనసాగుతుందని సత్యానందరావు చెప్పారు.దళితుల ఆర్థికాభివృద్ధికి అవసరమయ్యే సబ్ ప్లాన్ నిధులు గానీ,ఎస్సీ కార్పొరేషన్ గానీ,విదేశీ విద్య లాంటి పథకాలు నేడు కూటమి ప్రభుత్వం అమలు చేసి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటమే కాక అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అంబేద్కర్ ఏ ఆశయాల కోసం పోరాడారో ఏ హక్కుల కోసం కృషి చేశారో వాటిని అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## 135వ జయంతి వేడుకలు

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారత రత్న డా.బి ఆర్





అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాడుగులపల్లి మండలం చిరుమర్తి గ్రామంలో వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం దామరచర్ల మండల కేంద్రంలో వారి జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో ఒకరు.కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు.దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.మన జీవన శైలిలో మార్పులు రావాలి మన భవిష్యత్తు మారాలి అంటే చదువు ఒక్కటే ఆయుధం అని బోధించిన మహనీయులు వారు. అంబేద్కర్ కేవలం ఒక జాతిలో ఒక కులానికో, ఒక మతానికో చెందిన వారు కాదు.మన భారత జాతి సంపద వారు మన దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి వారు, ప్రతీ ఒక్కరు వారి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.

## డా" బి ఆర్ అంబేద్కర్ గారికి ఘన నివాళి

**రాయదుర్గం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభని ఉద్దేశించి






కళాశా ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఫరిసా ఫిర్దోస్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదినాన్ని సమానత్వ దినోత్సవం గా జరుపు కుంటున్నామని, ఆయన సమాజంలో బడుగు బలహీన వర్గాల వెనుకబా టుతనం లేని సాంఘిక సమానత్వం కొరకు అహర్నిశలు కృషి చేశారన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బాబు మాట్లాడుతూ సాధారణంగా భూమి పై ఎందరో పుడుతూ గిడుతూ ఉంటారని అయితే కొంతమంది పేరు మాత్రమే కలకాలం నిలిచి ఉంటుందని అలాంటి వారిలో అంబేద్కర్ గారు ఒకరన్నారు. కళాశాల ఎన్సిసి ఏఎన్ఓ కిరణ్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్లు మాట్లాడుతూ సమాజంలో తాము అభివృద్ధి చెందుతూ ఇతరుల అభివృద్ధి కొరకు పాటుపడినప్పుడే అంబేద్కర్ గారికి మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. పేద ధనిక వ్యత్యాసాలు లేకుండా మనిషిని మనిషిగా గుర్తించినప్పుడే అంబేద్కర్ కోరుకున్న సమానత్వం వెల్లివిరుస్తుందన్నారు. అనంతరం ఎన్సిసి క్యాడెట్లు రాయదుర్గం పట్టణంలో లక్ష్మీ బజార్ నుండి వినాయక సర్కిల్ ద్వారా అంబేద్కర్ విగ్రహం దాకా అంబేద్కర్ గొప్పతనాన్ని, రాజ్యాంగ విలువలను చాటి చెప్పే నినాదాలతో ఊరేగింపు జరిపి వినాయక సర్కిల్ యందు మానవహారంగా ఏర్పడి రాజ్యాంగ పీఠికను చదివి ప్రజలకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఏ.ఎన్.ఓ కిరణ్ జక్కల, బాబు, గోవర్ధన్,రఘు పాండురంగ,ప్రశాంత్ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ,జి. కోదండరాములు సి.దొడ్డ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం అందించండి

**జగమంత కుటుంబం నాది అన్న జగనన్న ఆశయాలే నాకు ముఖ్యం**
**కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటా - వైసిపి నేత తెర్నేకల్ సురేందర్రెడ్డి**





**కర్నూలు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కర్నూలు బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గోనెగండ్లకు చెందిన ఉప్పర లక్ష్మి నీ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్ళి మరీ పరామర్శించారు. వ్యవసాయ కూలి అయిన భర్త మునెప్పతో కలిసి ఆ తర్వాత డాక్టర్ ను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. వైద్యానికి కావలసిన సహాయ సహకారాలు తనవంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు తోడుగా ఉంటానని తెలిపారు. ఏ సమయంలో కలిసిన తనకు ఫోన్ చేసిన అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

### సేవా కార్యక్రమంగా గాలి సైదిరెడ్డి

## పుట్టినరోజు వేడుకలు

**మిర్యాలగూడ ఏప్రిల్14 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన యువనేత గాలి సైదిరెడ్డి తన పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవా కార్యక్రమంగా మార్చా



రు. గురు సాయి వెల్ఫేర్ అసోసియేషన్ అవంతిపురం వృద్ధాశ్రమంలో పండ్లు, స్వచ్ఛమైన భోజనాన్ని వృద్ధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాలి సైదిరెడ్డి మాట్లాడుతూ, సమాజంలో వృద్ధులు అనారోగ్యం, ఒంటరితనంతో బాధపడుతుంటే,వారికి అండగా ఉండడం ప్రతి ఒక్కరిలో సామాజిక బాధ్యతగా మారాలి అని అన్నారు.వృద్ధాశ్రమ నిర్వాహకులు సైదిరెడ్డి సేవాభావాన్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి శేఖర్ రెడ్డి,సజ్జల రాజిరెడ్డి, రేవంత్ రెడ్డి,గాలిజానీరెడ్డి, విక్రాంత్ రెడ్డి,మాజిడ్ , శ్రీకాంత్ ,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

### భారతరత్న డా"బీఆర్.అంబేద్కర్ కు ఘనంగా...

# నివాళులు అర్పించిన ట్రాఫిక్ సి.ఐ హాజీవల్లి


**పులివెందుల ఏప్రిల్ 14సూర్య న్యూస్:** పట్టణం లోని రమణప్ప సత్రం పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ సెంటర్ నందు భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న, బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, విజయానందన్ రెడ్డి,సురేష్ కుమార్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ హాజీ వల్లి మాట్లాడుతూ పేద విద్యార్థులు ప్రవేశ పరీక్షలలో రాణించడం కోసం స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషి ని



కొనియాడుతూ ఉపాధ్యాయ బృందం ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి విద్యార్థి అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఎంచుకున్న రంగంలో కష్టపడి కాకుండా ఇష్టపడి లక్ష్య సాధన కోసం కృషి చేస్తే విజయం మీ సొంతం అవుతుంది అని, లక్ష్య సాధనలో ఎన్ని అడ్డంకులు వచ్చిన, తల్లిదండ్రుల కష్టాలను, గురువుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకొంటూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మనిషి పేదరికం తో పుట్టడం తప్పు కాదు, ఉన్న వనరులను, అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక పోవడం,లక్ష్య సాధన కోసం కృషి చేయకపోవడం, తద్వారా పేదరికం తోనే మరణించడం క్షమించరాని తప్పు అని,ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, అమర్ నాథ్ కంప్యూటర్స్ యజమాని అమర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో...
# ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఉదయగిరి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** పట్టణంలోని బాలాజీ నగర్ బిజెపి కార్యాలయం నందు సోమవారం ఆవుల రోశయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాజ్యాంగం నిర్మాత డాక్టర్




బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల మైనార్టీల ఆశాజ్యోతి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. తరతరాలుగా అంటరాన్ని వారిగా నిమ్మ జాతులను అణచబడుతున్న దళిత బహు జనులలో సామాజిక చైతన్యం కల్పిస్తూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు. గతంలో అంబేద్కర్ పార్ల మెంటుకు పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ ఆనా డు ఓడించారని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగ నిర్మాతకు ఎన్నో అవమానాలకు గురయ్యారని అన్నిటికీ తట్టుకొని నిరుపేదల కొరకు పాటుపడిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. గతంలో పార్లమెంటు భవనంలో అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ పెట్టలేదని, కానీ నేడు మన భారత ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఆయన విగ్రహాన్ని పార్లమెంటు ఆవరణంలో నిర్మించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆయన కలలను నేడు ప్రధాన నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నెరవేరుస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు చల్ల సుభరత్నం వాల్మీక్, మండల ప్రధాన కార్యదర్శి ఖాజా నాయబ్ రసూల్ మస్తాన్, దుర్గయ్య యాదవ్, ఖాదర్ భాష, ఈర్ల వెంకటయ్య యాదవ్, చెర్లోపల్లి మాజీ సర్పంచ్ మతకాల రామలక్ష్మయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కృష్ణమూర్తికి సేవాశ్రీ పురస్కారం

**పేదలకు చీరలు, స్టీలు గ్లాసులు అందజేత**







**పార్వతీపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పార్వతిపురం టౌను పోలీస్ స్టేషన్లో వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న కొమిరి. కృష్ణమూర్తి పేద మహిళలకు, వృద్ధులకు చీరలు స్టీలు గ్లాసులు ఏ.ఎస్సై ఎం. సత్యనారాయణ సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డి. గురువులు, బొండపల్లి వెంకటరమణగా, డి. పెద గురువులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రతి నెలా తమ సొంత నిధులతో పేదల పట్ల ఉదారతను చాటుకున్నందుకు పోలీస్ క్రిష్ణ మూర్తికి ఆదివారం పార్వతీపురం సాహితీ లహరి, మంచుపల్లి సేవా సంస్థ వారు సేవాశ్రీ పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారాన్ని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ , ఏపి ఎస్టీ సెల్ చైర్మన్ డా.డి. వి. జి శంకర్ రావు లు తమ చేతులు మీదుగా అందజేశారు.

## రాజ్యాంగం ద్వారా అన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేక హక్కులను అందించిన
# ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ది

**హొళగుంద ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణం చేపట్టి దేశంలోని అన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేక హక్కులను అందించిన ఘన కీర్తి కల



వ్యక్తి అని దళిత సంఘం నాయకులు చిన్నహ్యాట శేషగిరి,సిహెచ్ నాగరాజు, హెచ్.చలపతి, కన్నారావు, దుర్గా ప్రసాద్, చిదానంద, నల్ల మల్లేష్, తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, ఐ టి డి పి హనుమంతు, నాగేంద్ర, భాస్కర్, రంగన్న,బిజెపి ప్రసాద్, ఎస్ డి పి ఐ నాయకులు సలాం హామీద్,అబ్దుల్ రెహమాన్, యువత సినిమా మంగయ్య, నాగ, అరుణ్, గోపాల్, రమేష్, తదితరులు అన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున జై భీమ్ నినాదాలతో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక భారతదేశానికే కాదు యావత్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అలాంటి అంబేద్కర్ ను నేడు దేశవ్యాప్తంగా దైవంగా కొలుస్తున్నారని అన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ ద్వారానే అన్ని సామాజిక వర్గాలకు సముచిత స్థానం దొరికిందని ఆయన స్ఫూర్తితోనే పలువురు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మిక్కిలినేని శ్రీనివాసులు, అలేఖ్య హొటల్ విజయ్, బిజెపి చాకలి రామలింగ, మహేష్, జనసేన వీరేష్, అశోక్,ఎస్ డి పి ఐ పార్టీ నాయకులు ఆఫీస్ ,బక్షి, దళిత సంఘాల నాయకులు, బుడగ జంగాల,ఎరుకల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన
# జనసేన నాయకులు

**పార్వతీపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్వతీపురం పట్టణ జనసేన పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్ర పటానికి



పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పత్రికా ముఖంగా మాట్లాడుతూ.. బలహీన, అనగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ఆయన సేవలు మరువలేనివాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు, యువ మెగాఫ్యామిలీ సేవా సంఘం అధ్యక్షుడు రాజాన రాంబాబు, జనసేన పార్టీ 25 వార్డు ఇంచార్జీ రాజాన బాలు ,9 వార్డు నాయకులు రౌతు బాలు , 6 వార్డు నాయకులు మనిపూరి హరి , 8 వార్డు నాయకులు దిలీప్ కుమార్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ శంకర్ కుమార్ , శివాజీ ,వినయ్ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయంలో డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**తాళ్లపూడి ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత రత్న మరియు నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుక తహసీల్దార్ కార్యాలయం తాళ్లపూడి నందు ఏ.ఎస్. ఓ జోడల వెంకట్ ఆధ్వర్యం లో పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆయన మాట్లాడుతూ అంటరాని తనం నుండి రాజ్యాంగ రచనా కమిటీకి అధ్యక్షునిగా, మొదటి న్యాయ శాఖ మంత్రిగా ఎదిగిన మహోన్నత వ్యక్తిగా ఎదిగిన అంబేద్కర్ ని ప్రపంచం మొత్తం కొనియాడుచున్నది అని అన్నారు అలాగే భారత రాజ్యాంగ సభలో అనేకమంది సభ్యులు ఉన్నప్పటికీ, రాజ్యాంగ రచనా భారం డా.బి.ఆర్. అంబేద్కర్ పైనే ఎక్కువగా పడింది అంబేద్కర్ కు ఇంగ్లిష్ భాషపై బాగా పట్టు ఉండటం, అనేక పుస్తకాలు చదివి ఉండటం, అణగారిన వర్గాల వారి సమస్యలు గురించి ఆయనకు లోతైన అవగాహన ఉండటం, చివర్లో రాజ్యాంగ సభలో పలువురు కీలక సభ్యులు వివిధ కారణాలతో రాజ్యాంగ రచనలో చురుకుగా లేక పోవడం వంటి వాటి వల్ల అంబేద్కర్ రాజ్యాంగ రచనలో కీలక పాత్రను పోషించారు అందుకే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాత లేదా భారత రాజ్యాంగ పిత అని పిలుస్తారని భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి సెంట్రల్ ప్రావిన్సెన్ లో సైనిక స్థావరమైన మహెూం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్) రాంజీ మలోజీసాక్పాల్ మరియు భీమబాయ్ దంపతుల 14వ



మరియు చివరి సంతానంగా జన్మించారు అని రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగా అంబేద్కర్ విశేష శ్రమ వహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం అని టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్ లో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు మరొకరు మరణించారు వేరొకరు అమెరికాలో వుండి పోయారు ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది అని రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదని, అని అన్నారు కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబరులో మంత్రి పదవికి రాజీనామా చేశారు అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్ళి చేసుకున్నారు మొదటి భార్య 1935లో మరణించింది 1956 అక్టోబరు 14న నాగ్ పూర్ లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు అంబేద్కర్ పెక్కు గ్రంథాలు వ్రాశాడు 'ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ', 'ప్రొవిన్షియల్ డీ సెంట్రలైజేషన్ ఆఫ్ ఇంపీరియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటీష్ ఇండియా', 'ది బుద్ధా అండ్ కార్ల్ మార్క్స్', 'ది బుద్ధా అండ్ హిజ్ ధర్మ' ప్రధానమైనవి ప్రసిద్ధ రచయిత బెవెర్లి నికొలస్ డాక్టర్ అంబేద్కర్ భారతదేశపు ఆరుగురు మేధావులలో ఒకరు అనిప్రశంసించాడుఅంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారు .భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా ఆయన పేరు పొందారు దేశ తొలి న్యాయ శాఖా మంత్రిగా పని చేశారు అని అందరూ ఆయనను స్మరిం చి ఆచరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. ఓలు నాగేశ్వర రావు, ఇబ్రాహీం,సంజీవరావు, సుజాత, సాయి, నాగేశ్వర రావు కావూరి,విజయ, వి.ఆర్.ఏ లు పాల్గొన్నారు .

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్నిరచించిన
# దేశ అభివృద్ధి కొరకు పాటుపడిన మహెూన్నత వ్యక్తి

**: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**

**గుంతకల్లు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా గుంతకల్లు పట్టణం నందు అంబేద్కర్





విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, గమ్మనూరు శ్రీనివాసులు హాజరవడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ భారత పౌరులు సరైన మార్గం లో నడిచి దేశ అభివృద్ధికి పాటుపడాలనే ముఖ్య ఉద్దేశం తో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాగం రచించడం జరిగిందఅని ఆయన 135 వ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని స్మరించుకోవడం ఎంతో సంతోషం అని భారత పౌరులు అందరు అంబేద్కర్ రాజ్యాంగాన్ని పాటించి దేశ అభివృద్ధి కి పాటుపడాలని కుల మతాలకు అతీతంగా అందరు కలిసిమెలిసి ఉండాలని ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. అనంతరం గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని బెంచి కొట్టాలలోని విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి, గుంతకల్ పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తెలుగుదేశం పార్టీ నాయకులు తలారి మస్తానప్ప,గుమ్మనూర్ వెంకటేశులు, పత్తి హిమబిందు, కౌన్సిలర్ ప్రభాకర్, విద్యా రాణి, ఎస్సెల్ రాష్ట్ర నాయకులు జింకల జగన్నాథ్, చికెన్ జగన్, అంజలి,మహదేవ్, మల్లేష్, ఓ చంద్రన్న, దశరథ రామ్, కేఎల్ సీనా వీరేష్, ఫ్రూట్ మస్తాన్, గుజిరి కాజా, పజుల్, మరియు గుంతకల్లు పట్టణ,మండల,కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్రేయపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** మండల పరిషత్ కార్యాలయములో "భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఓ ఎస్.వెంకట రామన్, పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఎంపిపి కుండా అన్నపూర్ణ మాట్లాడుతూ భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని. జీవితం, చదువు, ప్రధానంగా ఆయన ఏ అంశాలపై పోరాడారనే విషయాలను తెలుసుకోవాలని అన్నారు. అలాగే ఎంపిడిఓ ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు అని ఇదే డా. బి.ఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అని అన్నారు. భారతదేశపు అత్యంత్య గొప్ప నాయకులలో డా.బి.ఆర్.అంబేద్కర్ ఒకరు అని, స్వేచ్ఛ సమానత్వం గురించి ఆలోచించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమములో పరిపాలనాధికారి వి.రామ స్వారూప్, మంత్రిత్వ సిబ్బంది, మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీమణి కాకర్ల ప్రవీణ ప్రత్యేక పూజలు

**సీతారామపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరంను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ సందర్శించారు. సిద్దేశ్వరంలో కొలువైన ఇష్టకామేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు కాకర్ల ప్రవీణ కు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం సీతారామపురంలోని రాజా కాంప్లెక్స్ లో ఉన్న టిడిపి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ఆయన చూపిన మార్గాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి, మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సింగాల నాగేష్ యాదవ్, యువ నాయకులు ఎడమ ప్రవీణ్, వికాస్ బాబు, పిడుగు రమేష్, సీనియర్ నాయకులు వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, జాషువా, ఎస్ రాజశేఖర్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రత్నం తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ వ్యక్తి కాదు,ఓ యువశక్తి

**- ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**సామూహిక వివాహాలలో నూతన గంటలను ఆశీర్వదించిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి**

**హొళగుంద ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** రాజ్యాంగ నిర్మాత నిర్మాత నవ యువ చైతన్య స్ఫూర్తి ప్రదాత అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓ వ్యక్తి కాదు, యువతను చైతన్యపరిచే ఓ




సమూల శక్తి అని ఆలూరు తాలూకా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సామూహిక వివాహాల నందు ప్రత్యేక ఆకర్షణగా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి అంబేద్కర్ స్ఫూర్తితో ఏకమైన



నూతన వధూవరులు ప్రత్యేక ఆశయంతో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన జిల్లా దళిత సంఘ నాయకులను ఆయన కలిశారు. అంతకన్నా ముందు ఆలూరు పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ షఫీవుల్ల, కో కన్వీనర్ లక్ష్మన్న, ఎంపీపీ తనయుడు ఈసా, వైస్ ఎంపీపీ భర్త సింధువాళ్ళం హనుమప్ప,వైస్ ఎంపీపీ తనయుడు కెంచప్ప, ఎంపీటీసీ ఇంగళదహాలు మల్లికార్జున, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే గిరి, వైకాపా పార్టీ అనుబంధ సభ్యులు, సర్పంచులు ఎంపీటీసీలు బివిఆర్ అభిమానులు వైకాపా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తీ యాప్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సులు

**శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ:శక్తి టీం బృందం**

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని ఎమ్మిగనూరు శక్తి టీం బృందం ఏఎస్ఐ నటరాజ్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు టౌన్ సిఐ ఆధ్వర్యంలో ఏఎస్ఐ నటరాజ్, కానిస్టేబుల్ నాగరాజ్ శక్తి టీం బృందం ఆధ్వరంలో నలంద కళాశాల విద్యార్థినులకు శక్తి యాప్‌పై ఏఎస్ఐ నటరాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్న వారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుం దన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషా ల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు. అంతేకాకుండా ఇంట్లో నుంచి ఫిర్యాదు చేయొచ్చని, మిస్సింగ్ కేసు ఫిర్యాదులు ఈ యాప్






నుంచే చేయవచ్చ న్నారు. రాత్రి వేళల్లో ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు నియర్ బై షెల్టర్ బటన్ ప్రెస్ చేస్తే ఆయా ప్రాంతంలోని సురక్షిత హెూమ్‌లు చూపిస్తాయని తెలిపారు. విద్యార్థులు ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వారి మాటలకు విలువనిచ్చి నడుచుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఇంటిదగ్గర తల్లిదండ్రుల మొబైల్ ఫోన్ లను చూడకుండా, మంచిగా చదువుకొని సమయం దొరికినప్పుడు మిత్రులతో కలిసి ఉత్సాహంగా ఆటలను ఆడుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నా రు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల మాటలకు ప్రలోభ పడి వ్యక్తిగత సమాచారం, ఆధార్ కార్డు, పాన్ కార్డు వంటి వివరాలు ఎట్టి పరిస్థితులలో అపరిచిత వ్యక్తులకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం బృందం ఏ ఎస్ ఐ నటరాజు దశరథ రాముడు , నాగరాజు , నాగన్న మరియు ఆదిలక్ష్మి , నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# శ్రీమద్రామాయణము ధార్మిక జీవన మార్గదర్శిని శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ

### శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్

**కర్నూలు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రబోధించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయణమని, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదా గోకులం నందు నిర్వహించ బడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీమద్రా మాయణంలోని విభిన్న అంశములపైన ప్రవచన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామీజీ రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించి, రామాయణ వైశిష్ట్యాన్ని, రామా యణం ద్వారా మనం అభివృద్ధి పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా ప్రబోధించారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతు దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నదని, ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాతృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. శ్రీరామచంద్రమూర్తిని లోకానికి అందించిన కౌసల్య, శ్రీరామ సేవలో తరించిన లక్షణమూర్తిని అందించిన సుమిత్ర, వనవాసానికి వెళ్లమని నిర్దేశించి శ్రీరామ వైభవాన్ని లోకానికి చాటి చెప్పిన కైకేయి అనే ముగ్గురు మాతృమూర్తుల వైభవాన్ని వివరించారు. తదనంతరం శ్రీమద్రామాయణము మిత్ర ధర్మము అనే అంశంపై బి. సర్వజ్ఞ మూర్తి ప్రవచించారు. అన్ని ధర్మాల కన్నా స్నేహ ధర్మం చాలా గొప్పదని అలాంటి స్నేహం యొక్క విలువను చాటిచెప్పిన రామాయణం ఎంతో గొప్ప గ్రంథం అని వివరిస్తూ రామాయణంలోని దశరథుడు- రోమపాదుడు, దశరథుడు- జటాయువు, శ్రీరాముడు- గుహుడు, శ్రీరాముడు- సుగ్రీవుడు, శ్రీరాముడు- విభీషణుడు ఇలా విభిన్న వ్యక్తుల మధ్య ఉన్న స్నేహ ధర్మాన్ని వివరిస్తూ వారి స్నేహం సర్వకాలాలకు ఆదర్శనీయమని ఉద్ఘాటించారు. రామాయణ ప్రవచన యజ్ఞసంధానకర్తగా, సమన్వయకర్తగా డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. వారు రామాయణ వైశిష్ట్యాన్ని రామనామ స్మరణ ప్రభావాన్ని వివరిస్తూ రామాయణం సర్వదా శ్రేయోదాయక మార్గ నిర్దేశకమని వ్యాఖ్యానించారు. సాయంత్రం మాదినేని మధుసూధన్ శ్రీమద్రామాయణం- గురు ధర్మం అనే అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం - కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కర్ణాటి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం - మానవీయ విలువలు అనేఅంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షులు టి. రమేశ్ గుప్త, పాతాలం సుబ్బారావు, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాపరివారం పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, అనురాధ, లలిత, సునిత, సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






### ఆ మహనీయుని అంబేద్కర్ ఆశయ సాధనకై

# మనం అందరం పనిచేయాలి

### రావులపాలెంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**రావులపాలెం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** అంబేద్కర్ ఆ మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పనిచేయాలని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. అటువంటి మహానుభావుడు 134 వ జయంతి జరుపుకోవడం ఘనంగా నిర్వహించాలన్నారు. అనంతరం అక్కడి నుంచి కొత్తపేట మండలం బండారుపేట గ్రామంలో అంబేద్కర్ వేడుకల్లో పాల్గొన్నారు. బండారి పేట గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థులకు ,చిన్నారులకు పుస్తకాలు మరియు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు , కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.





# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**మహానంది ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మండలం లో మహానంది గ్రామ శివారు ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. అరటి తోటల్లో మంటలు రావడంతో చుట్టుపక్క రైతులు అరటి తోట కాలిపోతుంది అని అక్కడికి వచ్చి చూసేసరికి వ్యక్తి కాలుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఈ మేరకు నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, మొహం తీశాడు రామ్మోహన్ రెడ్డి, బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ రెడ్డి, సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలు నేటి భవిష్యత్తు పునాదులు

### ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ..ఎమ్మార్పీఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి యం.రమేష్ మాదిగ

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం అని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని, కర్నూలు జిల్లా,కర్నూల్ పాత బస్టాండ్ నందు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి ఎం రమేష్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుల వివక్షత అంటరానితనం నిర్మూలన కొరకు స్వేచ్ఛ సమానత్వం వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలైన 90% మెజార్టీ కులాల హక్కుల కోసం అభివృద్ధి సంక్షేమం సాధికారత స్వేచ్ఛ సమానత్వం విద్య వైద్యం ఉద్యోగ ఆర్థిక సంక్షేమ పరిశ్రమ రాజకీయ రంగాల్లో సామాజిక న్యాయం జరిగేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ణవ్యవస్థతో పోరాటాలు చేసి ప్రజలకు ఓటు హక్కును కల్పించి పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా కులం మతం భేదం





వర్గం ప్రాంతం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు చట్టసభల్లో ప్రాధాన్య ఉండాలని రాజ్యాంగాన్ని పొందుపరిచి హక్కులు కల్పించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయనను ఆదర్శవంతంగా తీసుకొని ప్రతి ఒక్కరు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కృషియాలి రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యంలో అవగాహనతో మెలిగి చైతన్యవంతులై వెనకబడిన యువతి యువకులను విద్యకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి వైపు నడుము బిగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళల హక్కుల కోసం న్యాయ శాఖ మంత్రి పదవికి

# రాజీనామా చేసిన మహనీయుడు

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మిద్దె మురళి

**పులివెందుల ఏప్రిల్ 14సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, 134 వ జయంతి సందర్భంగా పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ అంబేద్కర్ బతకాలనుకుంటే చాలా గొప్పగా బ్రతికేటోడు కానీ అణగారిన పిల్లల కోసం చదువుల కోసం మహిళల హక్కుల కోసం ఒకానొక దశలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీని వెధవరాలు అని గుడిలోకి కూడా రానిచ్చేవారు కాదని అయినా ఈ దేశానికి ప్రధానమంత్రి అయ్యారంటే దానికి కారణం భారత రాజ్యాంగమే అని సాక్షాత్తు ఇందిరా గాంధీ చెప్పారు.మహిళా లోకమా మీరు ఇళ్లల్లో ఏమేమి ఫోటోలు పెట్టుకుంటారో తెలియదు కానీ మీకు సమాన హక్కులు కావాలని పోరాడింది మాత్రం అంబేద్కర్ మాత్రమే ఈ భూమి మీద నడిచిన దేవుడు అంబేద్కర్ అని అన్నారు.



### నోరు అదుపులో ఉంచుకోకపోతే మూల్యం...

# చెల్లించుకోవాల్సి ఉంటుంది

### ఎమ్మెల్యే విరుపాక్షికి ఉండే ప్రజా అభిమానం నీకుందా

### ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై విరుచుకుపడ్డ మైనార్టీ నాయకుడు

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 సూర్య న్యూస్** ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి నోరు అదుపులో ఉంచుకో నోరు అదుపులో ఉంచుకోకపోతే మూల్యం చెల్లించుకోక నీకు తప్పదు అని చిప్పగిరి మండల మైనార్టీ నాయకుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సర్వర్ ఖాన్ ఆరో పించారు. సోమవారం కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా మండల కేంద్రమైన చిప్పగిరి లో తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెండు రోజుల క్రిందట కర్నూల్ డి డి ఆర్ సి సమావేశంలో ఆలూరు సమస్యలపై ఇన్చార్జి మంత్రి కి ఎమ్మెల్యే విరుపాక్షి సభలో మాట్లాడుతుండగా, అనవసరంగా సాటి ఎమ్మెల్యే అనేది లేకుండా నోటికి చెప్పడానికి పలకడానికి రాని పదజాలాలతో ఎమ్మెల్యే విరుపాక్షిపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే ప్రజా సమస్యల గురిం చి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను మాట్లాడుతుండగా పక్క నియోజకవర్గ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మీ ప్రభుత్వంలో మీరు ఏమి పీకినారు అని మాట్లాడ్డం అగౌరవపరచడం ఏమిటన్నారు. అధికార దుహంకారముతో సాటి ఎమ్మెల్యే పై మాట్లాడటం కరెక్ట్ కాదని తప్పుపట్టారు. ఆదోని ఎమ్మెల్యే వెంటనే ఆలూరు ఎమ్మెల్యే విరు పాక్షికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే నీకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.



### సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించటమే

# చంద్రబాబు లక్ష్యం

### రాయదుర్గంలో అంబేద్కర్ భవన్ నిర్మిస్తాం

### అంబేద్కర్ జయంతి సభలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు


**రాయదుర్గం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** ఆర్థిక అసమానతల్లేని సమాజ నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. దేశానికి లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు బి ఆర్ అంబేద్కర్ కలలు కన్న ఆశయ సాధనకు ముఖ్యమంత్రి అమల్లోకి తెచ్చిన పి 4 విధానం ఎంతగానో దోహదపడుతుంద న్నారు. సమాజంలో అత్యంత వెనుకపడ్డ బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధి బాటలో నడిపించాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. రాయదుర్గంలో సోమవారం జరిగిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సభలో ఆయన మాట్లాడారు. దేశ మేధావుల్లో అగ్రగణ్యులు, దళిత ముద్దుబిడ్డ జయంతి వేడుకలను టిడిపి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. ఆర్థిక అంతరాలు సమాజ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. పేర్లు, కులాలు, మతాలు వేరైనా అందరూ మనుసులమేనని, సాటి మనిషిని ప్రేమించాలనే భావన సమాజంలో కల్పిస్తూ అంతరాలు పూర్తిగా నిర్మూలించటానికి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. బలహీనవర్గాల స్వయం ఉపాధి కోసం రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లకు పూర్వవైభవం తీసుకురావటం జరిగిందన్నారు. బడుగులకు మేలుచేసే ప్రభుత్వం ఏపీ లో చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తోందన్నారు. ఆర్థిక అసమానతలు, సామాజిక అంతరాలు తొలగించటానికి అంబేద్కర్ ఆలోచనలన్నీ ప్రభుత్వం తూ. చ తప్పక పాటిస్తోందన్నారు. పేదరికంలేని సమాజ నిర్మాణానికి దోహదపడే పి 4 విధానాన్ని మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఎక్కువ మందికి ప్రయోజనం కలుగుతున్నదన్నారు. సమాజం నుండి ఆర్థికంగా బాగుపడ్డ వ్యక్తులు, సంస్థలు సమాజ శ్రేయస్సు కోసం దాతృత్వంతో ముందుకొచే వారి సహాయ, సహకారాలతో రాబోయే మూడు నాలుగేళ్లలో కనీసం 20లక్షల కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాయదుర్గంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు అంబేద్కర్ భవన్ కూడా తప్పక నిర్మించి తీరుతానని భరోసా ఇచ్చారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే తాను మంత్రిగా ఉన్నప్పుడు రూ.కోటి నిధులు మంజూరు చేయించిన తరువాత వచ్చిన వైకాపా విస్మరించిందన్నారు. అందుకు మున్సిపాలిటీ లోను అనుమతులు తీసుకుని తదుపరి జిల్లా కలెక్టర్ కు పంపడం జరిగిందన్నారు. అంబేద్కర్ భవనం నిర్మాణం బాధ్యత తానుతీసుకొంటానన్నారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి రాయదుర్గంలో కొత్త అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తామన్నారు.





# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

**మంత్రాలయం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజవర్గం లో భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞులు, అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్ రాఘవేందర్ రెడ్డి, దళిత జిల్లా, నియోజకవర్గాల దళిత నాయకులు చిక్కం జానయ్య, జి హనుమన్న, మాదిగ రత్నం అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మొదటగా జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళితుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన మహాయోధుడని లక్ష్మన్న కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అయిన శ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే ప్రజలు అన్ని వర్గాలు కలిసిపోయి సుఖంగా జీవిస్తున్నారని లక్ష్మన్న తెలిపారు. తదనంతరం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బడుగు బలహీన వర్గాల వారికోసం అణగారిన వర్గాల కోసం పోరాటం చేసి భారత రాజ్యాంగాన్ని రచించాడని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ముత్తిరెడ్డి, పల్లిపాడు రాంరెడ్డి, టిప్పు సుల్తాన్, సురేష్ నాయుడు, టిడిపి పెద్దకడబూరు మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, టిడిపి కోసిగి మండల అధ్యక్షులు జ్ఞానేశ్,మంత్రాలయం వరద రాజులు, దళిత జిల్లా నియోజకవర్గాల నాయకులు చిక్కం జానయ్య, హనుమన్న, మాదిగ రత్నం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి తో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మరియు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు గుడిపే సామేలు, కర్నూలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బోయ రవికుమార్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత అతిరథ మహారతులు, దళిత నాయకులు,జనసేన పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ అతిరథ మహారత నాయకులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
# అంబేద్కర్ జయంతి

**ఆత్రేయపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** కొత్తపేట విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పి. రాజు అధ్యక్షతన అంబేద్కర్ 134వ జయంతి




ఉత్సవం ఘనంగా నిర్వ హించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక సమానత్వానికి పోరాడిన యోధుడు, అణ గారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం కృషి చేసార న్నారు. అస్పృశ్యత నిర్మూల నకు ముందుండి ఉద్యమించి బౌద్ధ మతంలో మారారని తెలియచేసారు.విదేశాల్లో ఉన్నత విద్యను సాధించి, భారతదేశానికి ఆధ్యాత్మిక,రాజకీయ దిశనిచ్చారని అలాంటి ప్రపంచ మేధావిని స్మరించుకోవడం మనం చేసుకున్న అదృష్టమని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి రమాదేవి, అధ్యాపక అధ్యాపకేతర బృందం,అధికసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# అంబేద్కర్ జయంతి

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్** అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ పాలాభిషేకం, పూలమాలలతోడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్



జయంతి సందర్భంగా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పుష్పమాలలతో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు పాల్గొని మాట్లాడుతూడాక్టర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి యువకుడి పాత్ర కీలకం. మా ఫౌండేషన్ సేవా మార్గంలో అంబేద్కర్ విలువలను ఆచరణలోకి తేవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది అని తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అనేది యువత ఆధ్వర్యంలో నడుస్తున్న ఒక సేవా సంస్థ. పేదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడమే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ, విద్య, ఆరోగ్య, సామాజిక అంశాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రాధాన్యత పొందుతోంది. కార్యక్రమంలో పోలీస్ అధికారి భాస్కర్ ప్రత్యేక అతిథిగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫౌండేషన్ తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి,మనోహర్,రమణాచారి, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ ,సుమన్, బాబు తదితరులు సమూహంగా పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ ఆశయాల్ని స్మరించుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## క్రియాశీల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ


**కొవ్వూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో సోమవారం నాడు కొవ్వూరు ఉన్న బిజెపి కార్యాలయం లో క్రియాశీల సభ్యుల



సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమం లో బిజెపి శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ నివేదించిన ముఖ్య అంశాలను సభ్యులకు వివరించి వికసిత్ భారత్ సాధనకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి గురించి వివరించారు ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో క్రియాశీల సభ్యులందరూ కూడా సమన్వయంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు మరియు ఎంపీ పురందేశ్వరి, పిక్కి నాగేంద్ర మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ గారి సేవలు
# చిరస్మరణీయం:జడ్పీటిసి రామకృష్ణ (కిట్టు)

**దేవనకొండ ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని దేవనకొండ జడ్పీటిసి రామకృష్ణ (కిట్టు)



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ భరత జాతికి ఎనలేని సేవలు అందించారని ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు.అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కబీర్, టోపీ యూసుఫ్ బాషా, పెనుమాడ రామాంజనేయులు,రాజశేఖర్,మద్దిలేటి,పెద్దన్న,బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**మంత్రాలయం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ ప్రజలకు అంబేద్కర్ చేసిన సేవలు గూర్చి భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయనన్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా,అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ దేశంలో అన్ని మతాలు తెగలు బీసీలు, దళితులు, గిరిజనులు,వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమన్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక, సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. నేడు ( ఏప్రిల్ 14 ) అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని యావత్ భారతావని ఆయన దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకోవడం నిజంగా



మన అదృష్టమని అన్నారు. ఎప్పుడు అప్రమత్తులై, విద్యావంతులై, ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో, ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది అని అంబేద్కర్ అన్నారు. ఆ మహనీయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి, అంకితభావంతో మనందరం కృషి చేద్దాం అంబేద్కర్ కలలగన్న సాధించుకుందామని బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ సుంకేశ్వరి గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. మరియు ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా మహిళా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు డివిజన్ అధ్యక్షుడు సుమాల చార్లెస్,టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, మరియు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు యేసు రాజు మరియుఈ కార్యక్రమంలో సుంకేశ్వరి గ్రామ పెద్దలు స్వామినాథం, బాలస్వామి, సర్పంచ్ ముక్కరన్న, నాయకులు ఏసన్న, ఆర్ఎంపి దేవా, చిన్న బాలస్వామి,దేవరాజు, రాజన్న, అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణ బిల్లును
# రద్దు చేయాలి

### వేంపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీల భారీ ర్యాలీ
### వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు

**వేంపల్లె ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వేంపల్లె పట్టణంలోనీ




ముస్లిం మైనార్టీ సోదరులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మర్కస్ మసీదు నుంచి ప్రధాన వీధుల్లో జాతీయ పతాకం, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించి.. వీ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. వక్ఫ్ ఆస్తుల రద్దు, భారతీయ ముస్లింల మతపరమైన, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక గుర్తింపును బలహీన పరిచే అవకాశం కల్పించే నిభందనలను ఈ బిల్లు కలిగి ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇటువంటి చట్టం రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా దేశంలోని అన్ని మతపరమైన మైనారిటీల హక్కులను ధీర్ఘకాలిక ముప్పును కలిగిస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు యొక్క ముస్లిం గుర్తింపును మార్చే చర్య ఆమోదయోగ్యం కాదన్నారు. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు రద్దయేంత వరకు తమ నిరసనలు తెలుపుతూ ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల నేతలు ఖాజీ కరిముల్లా, మౌలానా ఇర్షాద్, డా.ఎస్ఎఫ్ బాషా, సాదక్ వలి, మునీర్, షబ్బీర్, షేక్షావలి, రహంతుల్లా, నిసార్, షబ్బీర్, బాబాషరీఫ్, ఖాన్, బాబా ఫకృద్దీన్, షాహుల్, ఫాస్టర్ రవికుమార్, దళిత సంఘాల నేతలు నాగన్న, రాజా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా
# అంబేద్కర్ జయంతి

**ఆలూరు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** ఆలూరు తెదేపా ఇంచార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ముందు గా అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ కు పూలమాలు వేశారు. వీరభద్ర గౌడ్




బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటాలను ఉద్దేశించి మాట్లాడుతూ, భూస్వాముల నుంచి చిన్న కూలీలకు రక్షణ కల్పించాల్సిందిగా శాసనసభలో ప్రవేశపెట్టి పెత్తందార్ల వ్యవస్థ రద్దు బిల్లును ప్రజల్లో ప్రచారం చేసేందుకు మహారాష్ట్ర కర్ణాటకలో వేలాది కిలోమీటర్లు ప్రయాణించి ఉపన్యాసించి ప్రజల్లో చైతన్య జ్వాలను వెలిగించారు అంబేద్కర్ అని అన్నారు. హిందూ కోడ్ బిల్లుపై పార్లమెంటులో సంవత్సరాల తరబడి చర్చ జరిగిన ఆమోదం పొందుకుపోవడంతో 1951 అక్టోబర్ 10వ తేదీన తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారాని , తదనంతర కాలంలో ఈ బిల్లులోని అంశాలే అనేక మహిళా సంరక్షణ చట్టాలకు మార్గదర్శిగా ఆమోదం పొందడం అరుదైన విషయం అని చెప్పుకొచ్చారు. ఈ దినమున బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారంటే ఆయన అపార జ్ఞానానికి ఆయన చేసిన పోరాటాలు నిదర్శనం అని, ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని, క్రమశిక్షణతో కూడుకున్న విద్యని అభ్యాసించాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాల స్ఫూర్తిని మన భుజస్కందాల మీద ఎత్తుకొని వ్యాప్తి చేసే దిశగా ప్రయాణం చేయాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. ఆలూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు నాయకులు హత్తిబెళగల్ ఈరన్న,తుమ్మలభీడు వెంకటేష్, మీసేవ రాము, రమేష్ నరసప్ప, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## హక్కులను కాపాడుకుందాం...
# ప్రమాదంలో రాజ్యాంగం...

రాయలసీమ శకుంతల

**కర్నూలు ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ప్రసాధించిన రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అణగారిన వర్గాలతోపాటు, ప్రతి ఒక్కరిపైన ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్య క్షురాలు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్,వైఎస్ ఆర్ ఐ సి సి నెంబర్ రాయలసీమ శకుంతల అన్నారు.డా



బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో రాయలసీమ శకుంతల . అశోక్ నగర్ వద్ద వున్న నిరాశ్రయ వసతి గృహంలో శకుంతల నాయకత్వంలో డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, లబ్ది చేకూరేలని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని, ఆర్థిక అసమానతలు పోవాలని తదితర అంశాలు పొందుపరుస్తూ ఆయన రచించిన రాజ్యాంగానికి నేటి పాలకులు తూట్లు పడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులకు విలువ లేకుండా పాలక వర్గాలు వ్యవహారిస్తున్న తీరు భాధ కలిగిస్తుందాన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ ప్రజలకు అందించిన హక్కుల కోసం పోరాడాలని అప్పుడే రాజ్యాంగం ప్రసాధించిన హక్కులు కాపాడుకోగలమని ఆమె పిలుపునిచ్చారు.నివాళ్లు అర్పించిన వారిలో ,కేర్ టెకర్ లతాశ్రీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఆత్రేయపురం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** ర్యాలి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల జడ్పీటిసి బోనం సాయిబాబు, మాజీ గ్రామ సర్పంచ్ పల్లెటి ధనలక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ ర్యాలీ అధ్యక్షులు మెర్ల



నాగేశ్వరరావు, పెండం వెంకన్న, జనసేన పార్టీ నాగేశ్వరరావు, మంగం లక్ష్మణరావు,గుడేల నాగేంద్ర, రమేష్, సత్తిబాబు, నరసింహమూర్తి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి,అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. అటువంటి మహానుభావుడు 134 వ జయంతి జరుపుకోవడం ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

### భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేసి
## నివాళులర్పించిన జిల్లాఎస్పీ జి. బిందు మాధవ్

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 14 సూర్య న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ జి. బిందు మాధవ్, మరియు జిల్లా పోలీస్ అధికారులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి నివాళులర్పించి



వారి కీర్తిని ప్రస్తుతించి వారు భారత దేశానికి మరియు అణగారిన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కరరావు, అదనపు ఎస్పీ ఎ ఆర్ శ్రీనివాసరావు, డీఎస్పీ ఎ ఆర్ శ్రీహరి రావు, జిల్లా కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్ ఆర్టీఐ ఆధ్వర్యంలో...
# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**బద్వేలు ఏప్రిల్ 14 సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు సోమవారం రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన అడుగుజాడల్లో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, ప్రజాస్వామ్యంలో ఉండే ప్రజానీకానికి అండగా ఉండాలని. నేడు భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదిగా ఉన్నది అంటే అది బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క కృషి బడుగు,బలహీన వర్గాలకు



అండగా ఉండేలా భారతదేశాన్ని ముందుకు నడిపించేలా భవిష్యత్తును ముందుగానే ఆలోచించి భారత రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన ఆర్థికవేత్త అంబేద్కర్ అని అందుకే నేటి యువత, విద్య, రాజకీయ నాయకులు, ఆర్థికవేత్తలకు కూడా అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా ఆయన అడుగుజాడలో నడుస్తున్నారని అంత గొప్ప నేత భారతదేశంలో జన్మించి భారతదేశ పౌరునిగా తలెత్తుకునేలా జీవిస్తున్నామంటే కేవలం ఆయన చేసినటువంటి పుణ్యమేనని ప్రతి ఒక్క విద్యార్థులు, నాయకులు అనుగుణంగా ముందుకు వెళ్లాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ ముఖ్య కార్య వర్గ సభ్యులు షేక్ కరీముల్లా,బోవిళ్ళ వీరారెడ్డి,కలువాయి రమణారెడ్డి, బద్వేల్ నియోజకవర్గ కన్వీనర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ మరియు అర్బన్ క్రియాశీలక
# కార్యవర్గ సభ్యుల సమావేశం

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 14సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలోరాజమండ్రి జిల్లా పార్టీ ఆఫీస్ లో రాజమహేంద్రవరం రూరల్





మరియు అర్బన్ క్రియాశీలక కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ఎమ్మెల్సీ సోము వీర్రాజు,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విచ్చేశారు. ముఖ్య అతిధులు సోమరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిరిపోవు అనగా జన సంఘం నుంచి జనతా పార్టీ మరియు భారతీయ జనతా పార్టీ ఏర్పడిన ప్రతి కార్యక్రమం కూడా ప్రతి విషయాన్ని కూడా కార్యకర్తలకు సోమ వీర్రాజు తెలియజేశారు .శ్యామ్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జన సంఘ వ్యవస్థాపకులు ఆనాడే తెలంగాణ ఎంపీ సీట్లు మరియు ఎమ్మెల్యే సీట్లు గెలవడం గురించి మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఏదైతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు జనసం పార్టీ గెలుస్తుందో ఈ విషయాలన్నీ కూడా కార్యకర్తలకు మరియు క్రియాశీల సభ్యులకు తెలియజేశారు. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మోడీ 2014 నుంచి ఏదైతే వికసిత్ భారత్ వైపు అటు వేస్తున్న అడుగుల గురించి మరియు మోడీ అభివృద్ధి ప్రస్తావన 2047 వరకు భారతదేశ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించిపోతుందన్న విషయం నా తెలియజేశారు. అలాగే వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రతి ఇంటికి ఇంటింటి కులాయ్ జలజీవిని మిషన్ ద్వారా త్రాగునీరు ఏర్పాటు చేస్తారని మరియు ఆయుష్మాన్ భారత్ ద్వారా 160 రకాలు ప్రతి పేదవారికి ఉచితంగా పంపిణీ చేసే విధంగా ముందుకు వెళు తున్న విష్ యు తెలియజేశారు. సబ్కా సార్ సబ్కా వికాస్ అనే నిదానంతో ప్రతి భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యులు ముందుకు సాగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు.ముఖ్య అతిథి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురంధేశ్వరి మాట్లాడుతూ 2024 నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం మరియు పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు రాబోయే రోజుల్లో స్థానిక స్థానిక ఎన్నికల్లో భాగంగా ప్రతి భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొనాలని సిసి నరేంద్ర మోడీ ఆశయాలని ముందుకు తీసుకెళ్లాలని నిరంతరం కార్యకర్తలకు అండగా ఉంటారని క్రియాశీల సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి , పూర్వ అధ్యక్షులు బొమ్మల దత్తు , అసెంబ్లీ అర్బన్ కన్వీనర్ యనమల రంగబాబు , రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్ , రొంగల గోపి , అడబాల రామకృష్ణ , నర్సుపల్లి హారిక , పొన్నాల లక్ష్మీ సంతోషి ,బూర రామచంద్రరావు ,వీర వీరాంజనేయులు ,కురగంటి సతీష్ కాలేపు సాయిరాం, డాక్టర్ ఉమా ,ఎర్ర నాగదేవి నిల్లా ప్రసాద్ ,పడాల నాగరాజు, కొయ్య వెంకటలక్ష్మి అడ్వకేట్ రాజేశ్వరి ,కొంతం కృష్ణ ,రవి అర్బన్ మరియు రూరల్ కి సంబంధించిన మండల అధ్యక్షులు క్రియాశీలక సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా కె.వి. సత్యనారాయణ
# బాధ్యతలు స్వీకరణ

**తూర్పుగోదావరి/ కోరుకొండ ఏప్రిల్ 14సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నూతన డీఎస్పీగా కె.వి. సత్యనారాయణ సోమవారం బాధ్యతలు



స్వీకరించారు. 1991 బ్యాచ్ కు చెందిన సత్యనారాయణ గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా, కాకినాడ ట్రాఫిక్ డీఎస్పీగా, రాజమహేంద్రవరం ఎస్.బి డీఎస్పీగా, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీగా మరియు పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా పనిచేశారు. రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆయన, సాధారణ బదిలీల్లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన శక్తి యాప్ పై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్. ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కల్పిస్తామని తెలిపారు. మహిళలు మరియు బాలికలు ఈ యాప్ ను తమ మొబైల్ ఫోన్లలో తప్పనిసరిగా ఇన్స్టాల్ చేసుకునేలా చర్యలు తీసుకుంటామని, తద్వారా వారిపై జరిగే నేరాలను అరికట్టవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, సత్వర చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హామీ ఇచ్చారు.

# అవకాశాలను అందిపుచ్చుకోండి

### ఇష్టమైన కోర్సులు ఎంచుకోండి - మీ విద్యాభివృద్ధికి నేను అండగా ఉంటా
### - ఇంటర్ విద్యార్థులతో మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య



కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇంటర్మీడి యట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మవరం ప్రభు త్వ జూనియర్ కళాశాల, సాయి కృప జూనియర్ కళాశాల, వాసవి జూనియర్ కళాశాల, పలు కళాశాల విద్యార్థులను సోమవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను పంచుకున్నారు. ఇంటర్ పరీక్షలో మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులందరికీ శుభాకాంక్షలు చెపుతూ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంత్రిగారు అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థుల కోసం ప్రభుత్వం మంచి సదుపాయాలను కల్పిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్య వల్ల మాత్రమే సాధ్యమవుతుందని , ప్రతి విద్యార్థి తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తాము చదవదలచుకొనే కళాశాలల్లో చేరడానికి తాను సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, సాయి కృప జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం రెడ్డి, వాసవి జూనియర్ కళాశాల ఇంచార్జ్ శివ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు


**దేవనకొండ ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో జై భీమ్ యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గాదె రోశన్న గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఎప్పుడైతే అప్రమత్తులై విద్యావంతులై ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు.ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవాన్ని నింపడానికి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనమందరం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుకన్న సమ సమాజాన్ని సాధించుకుందామని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా స్వాతంత్ర ఉద్యమ వీరుడుగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశ సేవలను వరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్



యువజన సేవా సంఘం సభ్యులు ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ యేసేపు ఫిలిప్ సంఘ పెద్దలు సత్యరాజు, పాస్టర్ రాజు, ఫిలోమాన్ నాగరాజు, పులి నరేష్, సెరెన్ కుమార్, శాంత రాజు, నాగన్న, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి...
# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్...రంగోలి గంగాభవాని

**విశాఖపట్నం ఏప్రిల్ 14 సూర్య న్యూస్** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని విశాఖ పట్టణంలోని ఆర్కే బీచ్ కిర్లంపూడి లేఅవుట్ చిన్న వాల్తేరులో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ విశాఖ జిల్లా అధ్యక్షురాలు రంగోలి గంగాభవాని ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని అటువంటి మహనీయుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని ఆమె కోరారు. ఆయన అంటరానితనం వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ, దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని భారత రాజ్యాంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ పద్మావతి, ఈస్ట్ కో ఆర్డినేటర్ సోని, రమణమ్మ, వెంకటేష్, డి రవిశంకర్, టి.శేఖర్, శంకర్, లీలావతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన
# గొప్ప నేత అంబెడ్కర్

**ఘనంగా134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**తూర్పుగోదావరి/ సీతానగరం ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** చిన్న కొండెపూడి ,వెదుళ్ళపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ ఈతకోట వీర్రాజు ముఖ్య అతిథులైనా చిన్న కొండేపూడి యూత్ చిడిపి వీర్రాజు అడ్వకేట్, చిడిపి గోపి విద్యాకమిటీ ఛైర్మన్, చిడిపి





దావీద్ మాజీ మండల ప్రెసిడెంట్. ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ పుట్టిన రోజు జయంతి సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహా నికి, పూలమాల వేసి ఘనంగా నిర్వ హిం చారు.ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ నిర్మాత, సామా జిక, రాజకీయ, ఆర్థిక విధా నాల నిర్ణేత, ప్రజా స్వామ్య పరిరక్షకుడు, ప్రపంచ మేధావి, అణ గారిన వర్గాల ఆరాధ్య దైవమని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కొనియాడారు. అట్టడుగు స్థాయి నుండి గొప్ప నేతగా ఎదిగిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందరికీ ఆదర్శమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచేందుకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చిడిపి (శ్రీను కార్పెంటర్), చిడిపి శేఖర్ బాబు టీడీపీనాయకులు చిడిపి సత్యానందం, (మాజీ విద్యాకమిటి ఛైర్మన్),కోడెల్లి శ్రీనివాసు,చిలిపి శివాజీ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ తదితరులు పాల్గొన్నారు.

## జె ఎన్ టి యు కె ప్రాంగణం లో భారతరత్న బాబా సాహెబ్
## డా బి ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఘనంగా వేడుకలు

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 14సూర్య న్యూస్** జేఎన్టీయూకే లోని యు సి ఈ కే వేడుకలకు ప్రో.సి ఎస్ ఆర్ కె ప్రసాద్,రెక్టార్ ప్రో కె వి రమణ, ఇన్చార్జి రిజిస్టర్ ప్రో.వి రవీంద్రనాథ్, ఓ ఎస్ డి ప్రో. డి కోటేశ్వరరావు, అధికారులు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జేఎన్టీయూకే ఎస్సీ, ఎస్టీ సెల్ లైసెన్ ఆఫీసర్ ఎం. కుమారస్వామి కార్యక్రమా నికి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రో. ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత






అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, స్వాతంత్ర సమరయోధుడు మరియు సామాజిక సంస్కర్త అని కొనియాడారు. ఆయన దేశానికి చేసిన కృషి సాధించిన విజయాలు చాలా ఉన్నతమైన అన్నారు. ఆయన జీవిత సంకల్పం నుంచి ప్రపంచ సమాజం నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. భారతదేశానికి అత్యుత్తమైన పటిష్టమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడు ఆయన సిద్ధాంతాలు ఆశయాలు ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర ఇస్తా అన్నారు. దేశంలో ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధ్యాపకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తే జేఎన్టీయూకే యూనివర్సిటీ ఉన్నత స్థాయిలో నడుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూకే ప్రొఫెసర్లు, రిటైర్డ్ ప్రొఫెసర్లు, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో ఘనంగా డా.బీఆర్.అంబేద్కర్
# 134 జయంతి వేడుకలు

**అంబేద్కర్ స్ఫూర్తితో విద్యా ప్రైవేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం: ఏఐఎస్ఏ**

**కర్నూలు ఏప్రిల్ 14సూర్య న్యూస్ :** ఏ ఐ ఎస్ ఏ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు.కర్నూల్ నగరంలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దగ్గర డా.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసినివాళులర్పించారు.ఈ సంద ర్భంగా AISA రాష్ట్ర కార్యదర్శి ఏ. నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎస్. నాగార్జున మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత ము దేశంలోని ప్రజలందరికీ ఆదర్శమని చిన్నతనంలోనే అంట రానితనంతో అనేక అవమానాలు ఎదురైనా, చదువును ఆయుధంగా మార్చుకుని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచి విద్యతోనే ఎదగొచ్చని ఆయన జీవితం చెబుతుందని డా. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులను ఇచ్చినప్పటికీ





నేటి పాలకులు ఆ రాజ్యాంగ విలువలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు. విద్య, ఉద్యోగాల్లో న్యాయం లేకుండా కులపరమైన వివక్ష పెరుగుతోంది. అంబేద్కర్ ఆశయాలను సాధించాలంటే యువత ఉద్యమాల వైపు అడుగులు వేయాలని విద్యా రంగంలో ప్రైవేటీకరణ, కషాయికరణ పునుకుంటు విద్యా వ్యవస్థను కార్పొరేట్ల చేతుల్లోకి అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఐక్యంగా పోరాటం చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు సతీష్,రాజేష్,కిరణ్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**చర్ల ఏప్రిల్ 14 సూర్య న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని చర్లలో ఘనంగా నిర్వహించారు.జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జిల్లా



అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి నేతృత్వంలో మండల అధ్యక్షుడు తోటమల్ల గోపాలరావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చర్ల సీఐ ఏ రాజు వర్మ , ఎస్ ఐ ఆర్ నర్సిరెడ్డి విచ్చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, సీనియర్ నాయకులు తడికల లాలయ్య, కొంగూరు రమణారావు,దొడ్డా ప్రభుదాస్, కొంగూరు నరసింహారావు ( రిటైర్డ్ ఉపాధ్యాయులు), మండల గౌరవ



అధ్యక్షులు మోత్కూరి ప్రభాకర్,సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జ్ బోళ్ల వినోద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోటమల్ల వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చీదరగడ్డ రవి, భద్రాచలం నియోజకవర్గ నాయకులు కారంపూడి సాల్మన్, తోటమల్ల విజయ రావు, నిట్ట అబ్బులు, రుంజాసుమన్, తోటమల్ల కృష్ణారావు, కొంగూరు సత్యనారాయణ,రుంజా రాజా, మైపా జోగారావు,



కోడి రెక్కల వెంకటేశ్వర్లు,ఇప్పా ప్రభుదాస్, చీదరగడ్డ వినోద్, మైస కాసుబాబు,కొంగూరు ప్రదీప్ కుమార్, బట్ట అనిల్, కర్రీ చింటూ, తోట అభిషేక్, రుంజ సోను,రుంజా ప్రకాష్, నిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.